ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 74343

కంచి ధర్మవరం బెనారస్ పెంగుపూరు
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

గాయత్రి ట్యుటోరియల్ కాలేజి
పటమట, రింగురోడ్డు, మేరిస్టెల్లా కాలేజి సమీపమున
పునఃప్రారంభం: 15-6-72
1 వ తరగతి నుండి మెట్రికి వరకు ఇంటర్మీడియట్ క్లాసులు గలవు. (ఇంగ్లీషు, తెలుగు మీడియంలు)
హాస్టల్, లేబొరేటరీ వసతులు గలవు.
ప్రిన్సిపాల్
సి. నూరి నారయ్య

123334

సంపుటి 12 : సంచిక 341 | విజయవాడ, జూన్ 13, 1972 మంగళవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

అగ్నిబాధితుల సహాయనిధికి మొదటి అరలక్ష

ఆపన్నులను ఆదుకొనవలెనన్న ప్రజాదీక్షకు ప్రత్యక్ష నిదర్శనం

లక్ష మేరను మరింత త్వరగా దాటగలమన్న ఆశాభావం

విజయవాడ, జూన్ 12—

"ఆంధ్రజ్యోతి-ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధి"కి విరాళాల రూపంలో మొదటి అర లక్ష నాలుగు రోజులలో సమకూరింది. ఆపన్నులను ఆదుకొనవలెనన్న ప్రజా దీక్షకు ఇది ప్రత్యక్ష నిదర్శనం.

కాని, ఒక్క అర లక్ష చాలదు, లక్ష రూపాయలైనా చాలవు. ఎండలు తగ్గలేదు, గాడ్పులు తగ్గలేదు. ఎప్పుడు తొలకరించగలదో తెలియదు. చిన్న, పెద్ద అగ్నిప్రమాదాలు జరుగుతూనే వున్నాయి; ఆపన్నుల సంఖ్య నానాటికి పెరుగుతూనే వున్నది.

ప్రభుత్వం వైపున ఎంత సహాయం జరుగుతున్నా, అది చాలదు. ప్రజలు కూడా ముందుకు రావాలి. కష్టాలలో వున్నవారికి, కడగండ్లలో పడినవారికి ఎవరి శక్తినిబట్టి వారు సహాయపడాలి.

మీ విరాళాలను త్వరగా, విరివిగా అందజేయవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

బంగ్లాదేశ్‌కు విదేశీ సహాయం

శ్రీ తాజుద్దీన్ వివరణ

కలకత్తా, జూన్ 12— బంగ్లా ఆర్థిక వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ కోసం తమ ప్రభుత్వం విదేశీ సహాయం స్వీకరించవచ్చునని బంగ్లా ఆర్థిక మంత్రి శ్రీ తాజుద్దీన్ అహ్మద్ వెల్లడించారు.

ఈ సహాయం స్వీకరించకపోయే ముందు బంగ్లా ప్రజానీకానికి సంబంధించిన వివిధ రంగాలు సహకారాత్మకమైన కృషి జరగాలని ఆయన అన్నారు.

బంగ్లా ఆర్థికంగా స్వయంపోషక వృద్ధి వ్యక్తిపై ఆధారపడగలగాలి. దాదాపు ఐదు సంవత్సరాల తరువాత విదేశీ సహాయానికి ఆదేశ మాత్రంగా పుంజుకోవలసి ఉన్నదని అయన అన్నారు.

ప్రణాళిక రూపొందించేటప్పుడు విదేశీ సహాయంపైకన్నా తమకున్న వనరులపైనే ఆధారపడుతూ మాత్రమే ఆధారపడి, అంతరాలు పేదలకు అయన అన్నారు.

ఇంతేకాక, బంగ్లాదేశ్ ప్రయోజనాలు దృష్ట్యా దీర్ఘకాలిక ప్రయోజనాలు కాస్త త్యాగం అవసరమని అన్నారు.

ప్రధాని ఇందిర పర్యటనపట్ల స్వీడన్ ఆసక్తి

స్టాక్‌హోం, జూన్ 12— భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రాక కోసం స్వీడన్ "ఎంతో ఆసక్తితో" ఎదురు చూస్తున్నది.

అనేక సంవత్సరాలుగా ఉభయ దేశాల మధ్య వున్న సత్సంబంధాలు శ్రీమతి గాంధీ పర్యటనవల్ల మరింత విస్తృతంకాగలవని స్వీడిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు ఆశాభావం వెలిబుచ్చారు. శ్రీమతి గాంధీ స్వీడన్ వ్యాపార రేవు ప్రారంభం కానున్నది.

జులై 31వ తేదీన తిరిగి రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 12— రాజ్యసభ సమావేశాన్ని జులై 31వ తేదీన ఎర్పాటుచేయాలని రాష్ట్రపతి ఉత్తరువు చేశారు ఈసారి సమావేశాలు పెట్టేటంకే ఒకటవ తేదీ వరకు కొనసాగవలసి ప్రస్తుతి మూడవసారిగా తెలియచేస్తున్నది.

నేడే ఒరిస్సా అసెంబ్లీ పార్టీ నాయకుని ఎన్నిక

ఎ ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ యాదవ్ ప్రకటన

భువనేశ్వర్, జూన్ 12 —

ఒరిస్సా శాసన సభ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక రేపు జరగనున్నదని ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు ఢిల్లీ నుంచి ఇక్కడకి రాగానే ప్రకటించారు.

వారు నాయకునికి పలానా వ్యక్తిని ఎన్నుకోవాలని వారు పెండరీబోర్డు ఎవరిని నిర్ణయించలేదని, ఉపదేశించలేదని జరగలేదని శ్రీ యాదవ్ తెలిపారు. అలాగే ఎన్నికకోసం ప్రత్యేక మార్గదర్శకాలు ఏవీ నిర్ణయించబడలేదని అయన అన్నారు సహకారంగా శాసనసభ్యులు ఓటు ఇవ్వడం ద్వారా నాయకునిఎన్నుకొనవలెనని అయనఅన్నారు.

ఈ గా శాసన సభ్యులు, మిత్రులు, కాంగ్రెస్‌లో చేరగోరేవారిని కలుసుకొని చర్చిస్తానని అన్నారు.

శ్రీ పట్నాయక్ ఆశాభావం

భువనేశ్వర్, జూన్ 12— కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రిణి శ్రీమతి సంధ్యా సత్పతి "ఒరిస్సాలో కాంగ్రెస్ మంత్రివర్గానికి నాయకత్వం వహించడానికి తగినవారు" అని ఉత్కళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిజూ పట్నాయక్ అభిప్రాయపడ్డారు.

శ్రీమతి సత్పతి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి బాగా సన్నిహితులు. ఆమె విశ్వాసం పూరగొన్నవారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను అమితంగా కాపాడగలవాడు అని శ్రీ పట్నాయక్ అన్నారు.

"జార్ఖండ్ పార్టీ కాంగ్రెస్‌లో చేరబోదు"

జార్ఖండ్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనమవుతుందన్న వార్తలను అఖిల భారత జార్ఖండ్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీ జయపాల్ సింగ్ ముంబాయిలో ఖండించారు.

"కాంగ్రెస్ మా పార్టీ చేరడానికి అంగీకరించిందని వస్తున్నదని చెప్పడం తప్పు" అని అయన అన్నారు.

ఇండిపెండెంట్ పార్టీగా జార్ఖండ్ పార్టీ

జాతీయ సభలో తమ పార్టీ ఇండిపెండెంట్ పార్టీగా వ్యవహరించగలదని జార్ఖండ్ పార్టీ అధ్యక్షులు శ్రీ జయపాల్ సింగ్ ముంబాయిలో, మరి ముగ్గురు పార్టీ ఎం. పి., ఎం. ఎల్. ఎ. లు గవర్నరును కలుసుకుని నేడు చెప్పారు.

ఈ విషయం ప్రజలకు తెలియజేస్తానని గవర్నర్ అన్నారు.

లోకం తీరు

"నీ కంటే నేను అదృష్ట వంతుడిని గురూ! మా ఇల్లు పట్టపగలు కాలడంవల్ల వొంటి మీద బట్టలన్నా మిగిలాయి!"

మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ప్రతిపక్షం వాకౌట్

బొంబాయి, జూన్ 12— మహారాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశం నేడు ప్రారంభమైంది. ప్రారంభ సమావేశంలోనే మొత్తం ప్రతిపక్షం వాకౌట్ జరిపింది.

రాష్ట్రంలో హరిజనులపైన, సరియా బాధితులపైన జరిగినట్టు వచ్చిన ఆత్యాచారాల గురించి సభ్యులు తెచ్చిన అనేక వాయిదా తీర్మానాలను స్పీకర్ అనుమతించక పోవడం వలన ప్రతిపక్షం వాకౌట్ జరిగింది.

సమస్యలు తీవ్రమైనందున జూన్ 14న పూర్తి చర్చ జరగవలసి స్పీకర్ తెలిపారు.

తణుకు తాలూకా ఆలమూరులో పెద్ద అగ్నిప్రమాదం

పదివేల బస్తాల ధాన్యం, వెయ్యి బస్తాల బియ్యం, 350 ఇళ్ళు బుగ్గిపాలు

ఖమ్మం జిల్లాలోని సురారంలోనూ సాంతం భస్మీపటలం

రాష్ట్రంలోని మరికొన్ని పల్లెలలో కూడా దారుణ విపత్తు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆదివారం, జూన్ 12— పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా ఆలమూరు గ్రామంలో నిన్న మధ్యాహ్నం జరిగిన హృదయవిదారక అగ్నిప్రమాదంలో 350 పెంకుటిళ్ళు సహా 350 ఇళ్ళు భస్మీపటలం అయ్యాయి.

అగ్నిమాపక దళాలు కొరతవల్ల పాయింత్రం అది గంటంపరకు మందుల అదుపులోకి రాలేదు.

సుమారు 10 వేల బస్తాల ధాన్యం వెయ్యి బస్తాల బియ్యం, దుస్తులు, పాత్రల విలువచేసే వారు. వెండి, బంగారు వగైరా మంచిలు పాలైనాయి.

ఇవిగాక 15 గడ్డివాములు, ఎరువు కొట్టాలు కూడా కాలిపోయాయి. వెయ్యి కొబ్బరిచెట్లు కాలిపోయాయి.

కాలువలో నీరు లేని కారణంవల్ల చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన వాడు విస్తృతమైన నీటిబిందెలతో వచ్చింది, మాడుకేడు గ్రామస్థులు భోజనవసతి కల్పించారు.

తాళ్ళపూడిలో 16 ఇళ్ళు దగ్ధం

తాళ్ళపూడి, జూన్ 12— పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా తాళ్ళపూడిలో ఈ నెల ఎనిమిదవ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో 16 ఇళ్ళు దగ్ధమై, 21 కుటుంబాలవారు నిర్వాసితులయారు.

నిరాశ్రయులయిన పైరు ఇంకనువచ్చి ప్రమాదాన్ని వివరించారు. పశ్చిమ శ్రీ మనవ పద్మ రాజారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సత్యనారాయణ, తహశీల్దార్ శ్రీ కె వెంకట్రామయ్య సహాయ కార్యక్రమాలను అమలుపరిచారు.

శ్రీకాకుళం జిల్లాలో గురండీ గ్రామం పూర్తిగా దగ్ధం

వలాస, జూన్ 12

శ్రీకాకుళం జిల్లా వలాసకు 10 మైళ్ళ దూరంలో వున్న గురండి గ్రామంలో ఎనభై ఇండ్లు మినహా పూర్తిగా దగ్ధమైపోయిట్లు నేడు తెలియవచ్చింది. గురండి గ్రామంలో మొత్తం 1000 ఇండ్లు వున్నవి. ఈ దామాణమంగా 10వ తేదీన జరిగినది.

చీరాల తాలూకా గ్రామంలో 83 ఇళ్ల దగ్ధం

చీరాల, జూన్ 12— ప్రకాశం జిల్లా చీరాల తాలూకాలోని అన్నంబొట్టవారిపాలెం మాదిగ వర్గానికి ఈ నెల 7 వ తేదీ వగలు 11 గంటలకు సంభవించిన అగ్నిప్రమాదంలో 83 ఇళ్ళు దగ్ధమైనవి. ఈ ప్రమాదంలో పశువులు మరణించినట్లు తెలియరాలేదు. వాటిలో లక్షల రూపాయలు విలువచేసే ఆస్తి నష్టమైనట్టు అంచనా వేశారు. మంటలవల్ల ఒక గేదె నష్టమైనట్టు తెలుస్తున్నది.

అగ్ని బాధితులకు సత్వర సహాయం అందేటట్లు చూడాలని శ్రీ పి.హెచ్. కోదండ రామయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సుభద్రపాలెంలో 121 ఇళ్ళు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కావేటిగూడెం, జూన్ 12— ఇక్కడకు 32 కిలోమీటర్ల దూరంలో వున్న సుభద్రపాలెంలో శనివారం నాడు జరిగిన హృదయవిదారక అగ్నిప్రమాదంలో 121 ఇళ్ళు దగ్ధంకాగా 200 కుటుంబాలు నిరాశ్రయమైనాయి.

హరిజనులు, గ్రామకర్షకులకి చెందిన ఇళ్లే దాదాపు వున్నాయి.

ఇళ్ళు ధాన్యం, పండులు, కొబ్బరి, గొర్రెలు కరెన్సీ నోట్లు తగులబడిపోయినాయి.

పంచాయతీ రికార్డు, కరెన్సీకూడా దగ్ధమైనట్టు గ్రామ సర్పంచ్ తెలియజేశారు.

స్థానిక డెప్యూటీ తహసీల్దారు శ్రీ బి. రత్నాజీరావు, కావనపట్టు శ్రీ ఈరి అంజనేయులు, సమితి అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసరావు ఆ ప్రాంతాన్ని సందర్శించారు.

సుభద్రపాలెం, పోతవరం రైతులు, కావనపట్టు శ్రీ అంజనేయులు శనివారం, ఆదివారం, సోమవారాలు బాధితులకు వంటవండి వడ్డించారు.

శ్రీ వీరశేఖరరావు నాయకత్వంలో కావేటిగూడెం నిండిపోలు అగ్నిమాపక దళాలు మంటలను శనివారం రాత్రి అంతా పోరాడి అదుపులోకి తెచ్చాయి

మంటలను ఆర్పిన వెంటనే అగ్నిమాపక యంత్రాలు రేంగి, తణుకు తాలూకాలకు వెళ్ళాయి.

చీరె అంటుకొని యువతి దుర్మరణం

కొత్తగూడెం, జూన్ 12— ప్రమాదవశాత్తు చీరె అంటుకొనడంవల్ల సింగరేణి

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రజ్యోతి
ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధి
సమయంలో జరిగిందే సహాయం
ఆపదలో ఆదుకున్నదే అమృతహస్తం
దయచేసి మీ విరాళాలు మాద్వారా వెంటనే అందజేయండి

రాష్ట్రంలో రెండు లక్షల టన్నులకు పైగా బియ్యం సేకరణ

—రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జూన్ 12—

మూడు లక్షల యాభై వేల టన్నుల బియ్యాన్ని పౌర్యూర్ చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఇప్పటివరకు 2,5,000 టన్నుల బియ్యం ప్రొక్యూర్ చేసింది.

ఈ వివరాలను "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి వెల్లడిస్తూ పౌర సరఫరాల శాఖ డైరెక్టరు శ్రీ బి. ఎస్. వాఫే రాష్ట్రంలో వినియోగం నిమిత్తం రెండులక్షల టన్నుల ముడి బియ్యం విల్వ చేయడమే ఈ ప్రొక్యూర్‌మెంటుకు ప్రాథమిక ఉద్దేశమని చెప్పారు.

నవంబరులో అంతమయ్యే అయిదు నెలల కాలంలో పేదవర్గాలకు సహాయపడే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కు ఈ బియ్యాలు ఉపయోగపడతాయని అయన అన్నారు.

ఇప్పటి వరకు సేకరించిన 2,35,000 టన్నులలో ఒక లక్ష టన్నులు మిల్లర్లనుంచి ప్రొక్యూర్ చేయబడినవి. రైతులనుంచి ధాన్యం ప్రొక్యూర్ చేయడానికి మార్కెట్ లో ప్రవేశించకపోవడం వలన కేంద్ర ఆహార సంస్థను కొరకం జరిగిందని శ్రీ వాఫే చెప్పారు.

మంచి నాణ్యం కలిగిన 'రత్న' రకాన్ని ప్రభుత్వం హెచ్చు ధరలకు స్వీకరిస్తున్నదని 'రత్న' రకం వంగడాలను ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పెద్దఎత్తున వేశారని శ్రీ వాఫే చెప్పారు.

లేహ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

శ్రీనగర్, జూన్ 12— కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సోనమ్ వాంగ్యాల్ కాశ్మీర్ అసెంబ్లీకి లేహ్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.

కృష్ణా డెల్టాకు సాగర్ నీరు

విడుదల చేస్తున్నట్టు మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు వెల్లడి

విజయవాడ, జూన్ 12— కృష్ణా డెల్టా కాల్వలలోకి నీటిని విడుదల చేసినప్పటికీ నీరు ఏ మాత్రం ఉపయోగపడే విధంగా లేదు అడుదుచేత నాగార్జునసాగర్ నుంచి జలాలను కృష్ణా డెల్టాకు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ సర్దార్ కోరారు.

నాగార్జునసాగర్ నుంచి కృష్ణా డెల్టాకు అదనపు జలాలను విడుదల చేయడానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంగీకరించారని శ్రీ ఎం. వి. కృష్ణారావు తెలిపారు.

నాగార్జునసాగర్ జలాల విడుదల వల్ల కృష్ణా డెల్టాలో అకాలమళ్ళకు నీటికొరత తీరగలదనే ఆశాభావాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు వ్యక్తపరచారు.

ప్రజలనుంచి 7 కోట్ల బుణం

రాష్ట్ర ప్రభుత్వం సేకరణకు కేంద్రం అనుమతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 12— 1972-73 వార్షిక ప్రణాళికకు అంతరంగిక వనరులకు తోడుగా ప్రజలనుంచి ఎనుకోట్ల రూపాయలు అప్పు పేకరించడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి నిచ్చింది.

ఈ విషయాన్ని ప్రణాళికా శాఖ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. విఠల్ నేటి మధ్యాహ్నం వెల్లడించారు

ప్రణాళికా శాఖ కార్యదర్శి శ్రీ విఠల్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రమేష్ రాష్ట్ర వార్షిక ప్రణాళిక అంతాయ వనరులు, పేకరణల విషయం చర్చించడానికి ఈ నెల ప్రారంభంలో ఢిల్లీ వెళ్ళారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 12—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 111.9 డిగ్రీల హీట్ డిగ్రీలు వున్నది.

హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 102.2 డిగ్రీల హీట్ డిగ్రీలు వున్నది.

వాణి నికేతన్
సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్: 7873.
M.B.B.S. ప్రైవేటు పరీక్షలు
15-6-1972 నుండి మొదటి బ్యాచ్ ప్రారంభము; గమనిక ఇంటర్మీడియట్ అండ్ B.P. గ్రూపులో 50% పైన మార్కులు రాగలవని నమ్మకమున్నవారందరూ చేరవచ్చును.
30-7-1972 నుండి పబ్లిక్ పరీక్షలు ప్రారంభము
వేణి పాల్ : పి. రంగనాథం

నిర్యాణము

మా తండ్రిగారైన
కేతినేని సుబ్బయ్య
గారు (వీరయ్యగారి కుమార్తు)
7-6-72 తేదీని స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతించుచున్నాము పెనకర్మ 19-6-72 తేదీని స్వస్థలమయిన వేమండ గ్రామములో జరుపుటకు నిర్ణయించబడినది.
వేమండ
గన్నవరం తాలూకా,
కృష్ణాజిల్లా.
ఇట్లు
కేతినేని సత్యనారాయణరావు
& బంధువులు & మిత్రులు

దొరికితే-నాతో చేతులు కలిపినట్టే కలిపినన్నే నాశనం చేయాలని చూస్తావా? చూశావా? నాపెనుకఎంత బలగముందో? ఇంకనిన్ను ప్రాణాలతో వదలను.
యస్.ఆర్.కంఠస్వామి
వారంతా కుక్కలు వీరంతా కుక్కలు
అన్నపూర్ణా ఆర్ట్స్
కె.యస్.ఆర్.దాస్ యస్.మిత్రుల్రాజు-ఎమ్.కె.రాధ

1972 జూన్ 13 మంగళవారం
శ్రీ నందన నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ విదియ విదియ: మ॥ 11-17 అనురాధ: ఉ॥ 6-32 పూర్వాషా: తె॥ 5-01 వర్జ్యం: సా॥ 5-50 నుంచి 7-20 వరకు

1972 జూన్ 14 బుధవారం
శ్రీ నందనామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ తదియ తదియ: ఉ॥ 9-15 పుష్యమి: తె॥ 4-26 వర్జ్యం: సా॥ 12-56 నుంచి 2-23 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

తిరిగి విజ్ఞప్తి

నాల్గురోజులలో "ఆంధ్రజ్యోతి - ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధి" మొదటి మెట్టును - మొదటి అర లక్ష మెట్టును - దాటింది. ఇందుకు తొడ్పడిన దాత లందరికి మా వందన, అగ్ని బాధితుల పక్షాన మా నమస్కారాలు.

అయితే, ఇది మొదటి మెట్టు మాత్రమే. ఈ నిధి మరి పెక్కు మెట్లను దాటాలి. వీలైనంత త్వరగా, వీలైనంత మేరకు పైకి పోవాలి, పైపైకి పోవాలి.

వేనవి మనకు కొత్త కాదు. కాని, అతి తీవ్రమైనది ఈ వేనవి. వడగాడ్పులు మనకు కొత్త కావు కాని, ఇప్పటి వడగాడ్పులు బీహారుకోవలె వందలమందిని కాకపోయినా, మన తెలుగు గడ్డపై కొన్ని పదుల మందిని పొట్టబెట్టుకున్నాయి. పోతే, బీహారుకు అంతగా లేని అగ్నిప్రమాదాల బెడద మనకు చుట్టుకున్నది.

ప్రజలు జాగ్రత్తగా వుంటున్నా, ఫైర్ ఫైటింగ్ సర్వీసువారు మెలకువగా వుంటున్నా, ఇప్పటికీ అక్కడక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతూనే వున్నాయి ఇప్పటికీ కొన్నిచోట్ల విశేషంగానష్టం జరుగుతూనే వున్నది.

ఇళ్ళ నష్టాలకు అంకె లుండవచ్చు; ఆస్తి పాస్తుల నష్టానికి అంచనా లుండవచ్చు. కాని, ఇల్లు కాలిపోగా, ఇంటిలోని సమస్తం కాలిపోగా, కట్టుగుడ్డలతో మిగిలినవారి దుఃఖాన్ని ఏ అంకెలు తెలపగలవు? వాటి పిటూర్పులను గురించి, కన్నీటిని గురించి ఎవరు అంచనాలు వేయగలరు?

వస్తువులకైనా వెలలు వేరు, విలువలు వేరు. కన్నవారిచ్చిన కంచం పది రూపాయలే, మంచం యాభై రూపాయలే కావచ్చు అయినా, అవి కాలిపోతే, ఎన్ని రూపాయలు పెట్టి కొనుక్కున్నా, అవి కన్నవారిచ్చిన కంచం, మంచం కాబోవు. పెళ్ళినాటి పట్టుచీర వెల పంద రూపాయలే కావచ్చు. అయినా, అది కాలిపోతే ఎన్ని వందలు పెట్టి కొనుక్కున్నా, మరొక పట్టుచీర పెళ్ళినాటి చీర కాబోదు. పిల్లలు బడిలో పొందిన బహుమానాల వెల పది రూపాయలైనా కాకపోవచ్చు. అయినా, అవి కాలిపోతే ఎన్ని రూపాయలు పెట్టినా, ఆ బహుమానాలు తిరిగి రావు కొన్ని సందర్భాలు, కొన్ని సన్నివేశాలు, కొన్ని స్మృతులు సామాన్యపు వస్తువులకు సయితం వెలతో సంబంధం లేని విలువలను కల్పిస్తాయి. అట్టి విలువలు గల వస్తువులు కాలిపోయినప్పుడు బ్రతుకే కాలిపోయినట్లు అనిపించడం కద్దు.

ఈ విషయాలను మేము వ్రాయడం ఈనాడు ఎంద రెందరో తమ బ్రతుకులే బుగ్గి అయిపోయినట్లు బాధపడుతున్నారని చెప్పడం కోసమే వారి బాధను మనం తీర్చలేము; కాలమే దాన్ని తీర్చాలి. కాగా, ఈలోపల మనం చేయగలిగింది వారి బాధాతీవ్రతను కొంతవరకైనా తగ్గించడానికి ప్రయత్నించడమే.

మన ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తున్నది కనుక, మనం చెయవలసింది లేదను కొనడం భావ్యం కాదు ప్రభుత్వంతోపాటు మనం కూడా మనకు చేతనైన సహాయాన్ని పూర్తిగా చేయాలి "మన కష్టాలలో మనం ఒంటరిగా మిగలలేదు. మన ఇరుగు పొరుగు, మన సంఘం, మన జాతి మన వెన్నుకాచింది" అనే సంతృప్తిని ఆపన్నులైవున్న మన తోటి ప్రజలకు కలిగించాలి

ఇందుకు ఒక మార్గం - మేము ప్రారంభించిన విధికి మీ విరాళాలను పంపించడం. ఎవరి స్థితికి తగినట్లు వారు, ఎవరి స్తోమతకు తగినట్లు వారు, ఈ విరాళాలను పంపించవచ్చు. మీరు పంపినదానిలో ప్రతి పైసా సద్వినియోగం కాగలదని, అది ఆపన్నులకు చేరగలదని మేము మీకు గట్టిగా చెప్పగలము.

మీరు పంపగోరుతున్న విరాళాన్ని సరాసరి మాకే పంపించండి. దాన్ని వెంటనే పంపండి. "మీరు కూడా పంపించండి" అని ఇతరులను ప్రోత్సహించండి నేటి ఆపన్నుల సంఖ్య అధికమైనా, మన తెలుగు జనాభా నాలుగైదు కోట్లలో వారు ఎన్నవ వంతు? వారిని ఆదుకొనడం మనకు ఎందుకు అసాధ్యం కావాలి?

అన్నవరం అగ్ని ప్రమాదంలో స్త్రీ దుర్మరణం

600 ఇళ్ళు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జూన్ 12 — ఇక్కడకు 30 మైళ్ళ దూరానగల అన్నవరం ఈ నెల 9వ తేదీన జరిగిన భయంకరమైన అగ్నిప్రమాదంలో 591 పూరిళ్ళు కొన్ని పెంకుటిళ్లు, ధాన్యంపుట్టలు దగ్ధమైనాయి. ఇందులో 1500 కుటుంబాలు నిరాశ్రయులైనాయి.

మొత్తం పరకతో నిర్మితమైన పట్టణం కూడా తగలబడడంతో ఒక శ్రీ నజీవంగా దహింపుకొని పోయింది.

అక్కడ నీరు లేనందువల్ల సాయంత్రానికి ఒకే ఒక ఫైరింజన్ వెళ్ళినందువల్ల మంటలు తేలికగా ఆరలేదు.

ఆర్.డి.ఒ. శ్రీ రాజేంద్రరావు, ప్రత్తిపాడు తహసీల్దారు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

ఎడమ తేడీ అన్నవరం దేవస్థానం అగ్నిబాధితులకు భోజన వసతులు ఏర్పాటు చేసింది. వస్త్రక సంఘం ఎర్రమిదవ తేడీ ఏర్పాట్లు చేసింది.

అగ్నిబాధితులకు కుటుంబానికి వంద రూపాయల వంతున సహాయం చేయవలసిందిగా ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణారావు బహిరంగంగా ప్రకటించడంతో 50 రూపాయల వంతున చేసే సహాయాన్ని స్వీకరించరాదని అన్నవరం అగ్ని బాధితులు నిర్ణయించుకొనట్లు ప్రత్తిపాడు శాసన సభ్యులు శ్రీ ఎం. వీరరాఘవరావు తెలియజేశారు.

అన్నవరం కరవు ప్రాంతం కనుక ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలని ఆయన అన్నారు.

అగ్ని ప్రమాదం వల్ల మూడు లక్షల రూపాయల మేరకు నష్టం సంభవించిందని శ్రీ వీరరాఘవరావు తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధి

విజయవాడ, జూన్ 12 — ఆంధ్రప్రదేశ్‌లోని అగ్ని బాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" ప్రారంభించిన విధికి నేడు కొత్తగా అందిన విరాళాల వివరాలను ఈ దిగువ ప్రచురిస్తున్నాము:

నిన్నటి మొత్తం	రు 48,536
శ్రీ సంతోష్ కుమార్, శ్రీ వినయ్ కుమార్, ప్రొపయిటర్స్, కృష్ణా మహల్ సినిమా, గుంటూరు	1 116
అప్సర సినిమా, విజయవాడ	516
ఎం. వెంకటేశ్వరరావు అండ్ సన్స్, విజయవాడ	516
విజయవాడ విజయ టాకీస్, తాడేపల్లిగూడెం	116
ప్రభాత్ టాకీస్, తాడేపల్లిగూడెం	116
శ్రీ కాసూరి శివాజీరావు విజయవాడ	51
శ్రీ వి. శ్రీహరిరావు, ఏజెంట్, "ఆంధ్రజ్యోతి", హైదరాబాద్	50
శ్రీ కె. సూర్యనారాయణ, విజయవాడ	25
శ్రీ పి. ఎస్. ప్రకాశ్, బి. ఇ. విజయవాడ	10
నేటి మొత్తం	రు 51 052

అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి ఇండియా పర్యటన

కయిరోలోని భారత రాయబారి శ్రీ బహదూర్ సింగ్ వెల్లడి

కయిరో, జూన్ 12 — వచ్చే రెండు నెలలో అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి డాక్టర్ మహ్మద్ హసన్ ఇండియా పర్యటించనున్నట్లు భారత రాయబారి బహదూర్ సింగ్ మొన్న తెలియజేశారు.

అలెగ్జాండ్రియాలో మొన్న ఆయన జర్నలిస్టుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విధంగా తెలియజేశారు. సాంస్కృతిక ప్రతినిధి వర్గం ఇండియా పర్యటించి, రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకొనడానికి ఇండియాలో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొనవలసిన అవసరం కూడా చెప్పారు.

త్వరలో జరిగనున్న ఇండో-పాక్ శిఖరాగ్ర సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ పాకిస్తాన్‌తో సంబంధాలలో సూత్రశత్రుత్వాన్ని ప్రారంభించాలని ఇండియా ఆశిస్తున్నదని, అందువల్లనే ఎట్టి పరిష్కారం సాధించకుండా తన్నులకు తన సంసిద్ధతను తెలియజేసిందని శ్రీ బహదూర్ సింగ్ సమాధానం చెప్పారు.

మరొక చేనేత కేంద్రం

గుంటూరు జిల్లాలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక పెద్ద చేనేత కేంద్రం

వేలాది చేనేత మగ్గాలకు చిచ్చు, వేలాది కార్మిక కుటుంబాలకు చిచ్చు

కడగండ్లపాలైన గుంటూరు జిల్లా ప్రాంతాల కన్నీటి గాథ

తెనాలి, గుంటూరు జిల్లాకు గుండె వంటి పట్టణం. వ్యాపారపరంగా, సాంస్కృతికంగా, పారిశ్రామికంగా, రాజకీయంగా ముందంజవేసే. ఇప్పుడిప్పుడే పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతున్న పట్టణం. అయితే, ఈ సంవత్సరం భగభగ మండే అగ్నిజ్వాలలనుంచి ఈ పట్టణం, పయితం తప్పించుకోలేకపోయింది. అంతే కాదు. కడదేరి అయిదురోజులుగా ఏదో ఒక భాగం నష్టపడుతూనే వున్నది.

ఎక్కడ ఏ అగ్నిప్రమాదం వాటిల్లినా తొలిగా దాని జిహ్వాదావల్యానికి దక్షిణ తలిగించేవి పూరిగుడిసెలే. రెక్కాడితేకాని డొక్కాడని ఈ పేదప్రజలే ఎదా పెదా తగిలే ఇతర దెబ్బలన్నింటితోపాటు అగ్గిదెబ్బకూడా గట్టిగా తగులుతున్నది. తెనాలి, ముత్తంశెట్టిపాలెంలో కూడా ఇంతే జరిగింది.

ముత్తంశెట్టిపాలెంలో చేనేత కార్మికుల సంఖ్య హెచ్చు. మొన్నొకవారం జరిగిన పెద్ద అగ్నిప్రమాదం ఈ పేటలో మొత్తం 125 ఇళ్ళు బుగ్గిపాలైపోయాయి. విటిలో దాదాపు అందరు చేనేత కార్మికులే వుంటున్నారు.

చేనేత కార్మికులకు ఒక్క మగ్గం పోతే

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

చాలు ఒక ఏడాది బ్రతుకుతెరువు నశించిపోయినట్టే. ఒక్క పంచెదారం పోతేదారికి బుంగ్రగ్గులై పోయినట్టే, ఒక్క నూలుదారం పోతేచాలు అతని నోటిదగ్గర కూడు దాదాపు పోయినట్టే, అటువంటి ఇక్కడ సుమారు నాలుగు వందల మగ్గాలు నామరూపాలు లేకుండా దగ్ధమైపోయాయి ఇవే దాదాపు లక్ష రూకలవరకు వుంటాయి. నాలుగువందల కుటుంబాల వారికి జీవనభృతి పోయింది

చేనేత కార్మికులు ఇక్కడ అసుపెద్ద సెడుసును నిర్మించి గుడిసెలను వేయించుకొంటున్నారు ఇక్కడే మూడు వందల మంది నేత నేసుకుంటూ వుంటారు. ఈ మొత్తం పెద్దలు దగ్గమై కేవలమైన గోడలు మాత్రం మొండువారిన వారి గుండెలవలె నిలచివున్నాయి. మొత్తం నష్టం రెండు లక్షరూపాయలు దాటివుంటుందంటున్నారు.

ముడిసరుకు, నూలు, పుట్టి అయిన సరుకు, రంగులు మొదలయినవన్నీ బూడిదైపోయాయి.

ఇక్కడి ముఖ్యంగా పడాల రామకృష్ణయ్య, మాదర్ల వెంకటగోపాలరావు తాడి వెంకటరత్నం మొదలైన చేనేత కార్మికులు తిరిగి ఇంటికి కొలుకోలేనంతగా దెబ్బతినిపోయారు. ఒక్క ధాన్యపు పొడ్డు వంద్రరావుగారే 21 వేల రూపాయలకు పైగా నష్టపోయారు, ఇలాగే మిగిలినవారు.

ఈ అగ్నిప్రమాదంలో నాలుగు డాబాలు సయితం దెబ్బతిన్నాయి. అంటే ప్రమాదం ఎంత ఘోరంగా పరిణమించిందో ఊహించుకోవచ్చు

తెనాలి దిగంతల మాలపల్లిలో 150 ఇళ్ళు వున్న ప్రాంతం ఇక్కడ ఇంతకుముందు ఇళ్ళు వున్నాయి అని చెప్పుకోవడానికి కూడా వీలులేనంతగా శ్మశానమైపోయింది. వీరందరు కూలివాలిచేసికొని ఏ పూటగంజికి ఆ పూట దేవులాడుకొని బ్రతుకులను ఈడుస్తూ, భారంగా వెళ్ళదీస్తున్నవారు. చినరావూరు 50 ఇళ్ళకు చెందిన బహుకుటుంబీకులు ఆధోగతి పాలై పోయారు రామలింగేశ్వరపేటలో రెండు గడ్డివాములు కమిలి కమిలి కాలిపోయాయి.

విజయవాడలోని మంచి పాండురంగం పేటలో రెండు వందల గృహాలు పరకతోనివి అయిపోయాయి. ఇది విరువిదల స్థానం. ఇక్కడ కూడా చేనేత కార్మికులు హెచ్చు సంఖ్యలోనే వున్నారు. ఈ ఇళ్ళలో కొత్త దడాలు కూడా వున్నాయి వాటిలో ఒక దాంట్లోకి ఇంకా గృహప్రవేశం కూడా జరగలేదు. పరుగుపేకల మధ్య పురతి మంటలు చెలరేగి అంటుకొంటున్నాయి....

తెనాలిలో పరశురామప్రతి అయిన పడవల రామకృష్ణయ్య మరమగ్గాల సొసైటీ

అట్టిపోలు, బౌద్ధ సంస్కృతికివలనే అట్టిపోలు వంచెలకు ప్రసిద్ధి. వున్నట్టుండి మొన్న ఇక్కడ విప్పుటుకొని మూడు రోజులుగా ఏదో ఒక మూల దగ్ధమైపోతూనే వున్నది. ఇప్పటికి మొత్తం ఇక్కడ 140 గృహాలు పరశురామప్రతి అయిపోయాయి 15 గడ్డి వాములు, 20 దాదాపు కూడా భస్మీపటలమైపోయాయి, ఈ దెబ్బతో 90 కుటుంబాలకు చెందిన చేనేత కార్మికులు, చేనేత పారిశ్రామికులు ఇడుముంపాలైపోయారు.

95 మగ్గాలు, 304 ఇతర నేత సామగ్రి, రు. 1400 విలువచేసే రెండు మానులు, ఒక్కొక్కటి రు 60 ఖరీదు చేసే నూలు పెట్టెలు 100, నగదు రు. 2 500, 2 000 రూపాయల విలువగల నేసివుంచిన బాపులు అగ్ని జ్వాలలో దహించుకుపోయాయి. మొత్తం రెండు లక్షల మేర నష్టం వాటిల్లింది.

వారికి నేటివరకు ప్రభుత్వం సహాయం అందలేదు. చేతి ఉత్పత్తిదార్ల సహకార సంఘంవారి సాయం కూడా లేదు. అయితే, దీని నేపథ్యం శ్రీ రామనాథం జగన్మోహనరావు, ఇతర పెద్దలు, ప్రజల ఆదుకొనబడే వారికి కలవగలగుతున్నారు.

ఈ గ్రామంలో ఈ అగ్నిప్రమాదాల వల్ల శ్రీయుతులు నందం వెంకటేశ్వరు, సుందర యూనాది, కవుతరపు పెంపయ్య, పోలిన వీరాస్వామయ్య, కొలను కృష్ణమూర్తి, కె. భాస్కరరావు మొదలైన వారు బాగా దెబ్బతినిపోయారు.

శ్రీ మోరం వెంకటేశ్వర్లు నిర్వహిస్తున్న అప్సర ఫ్రమిసరీ స్కూలుకు చెందిన నాలుగు షెడ్డులు, వాటిలోని పరికరాలు మొత్తం ఎమీ మరి మిగల కుండా దగ్ధమైపోయాయి ఇవే దాదాపు లక్ష రూకలవరకు అవుతుంది. అగ్నికి ఇదొక పాఠశాల అని, ఇదొక పేదరాశి కుటీరమని, ఇదొక దాస్యరాశిని, ఇదొక దర్శకాలం అని భేదం ఎరుగుకుండా అందినకొడికి అంతా భస్మీపటలం చేసుకొంటూ పోవడమే దాని ధర్మం

భట్టిప్రోలులో పూర్తిగా దగ్ధమైన అజీజ్ ప్రయిమరీ స్కూల్



అద్దేపల్లిలో అన్నీ కోల్పోయి రక్షణ పంచతో మిగిలిన పసుపులేటి వెంకటేశ్వర్లు

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

అదే పల్లి

దీనిని ఆపకొనే అద్దేపల్లివున్నది. అద్దేపల్లి భట్టిప్రోలు నందాయితీ దే. ఇక్కడ 58 పక్కా ఇళ్ళు దగ్ధమైపోయాయి. 60 గడ్డి వాములు తగులబడిపోయాయి. ధాన్యం మొత్తంగా మసిఅయిపోయింది. మూడు గొడ్లు చచ్చిపోయాయి. ఎనిమిది ఇండ్లు కాలిపోయాయి మొత్తం నష్టం లక్ష మేరకు వుండవచ్చునని అంచనా వేస్తున్నారు. మున పటుగారు. ఈమునపటుగారి మీద గ్రామీణులు ఆశలు పెట్టుకొన్నారు.

ఇక్కడ బాగా నష్టపోయింది శ్రీ పసుపులేటి వెంకటేశ్వర్లుగారు. ఆయన మూడు భాగాల పెద్ద పెంకుటింటితో పాటు ధాన్యం, సగడు, వస్త్ర సామగ్రి మొత్తంగా పర్యవసానమైపోయాయి.

ఆ ప్రక్కనవున్న వేమవరం రెండు పాడుగా దగ్ధమయింది పెదపులివర్రప్రక్కవున్న కొత్తపాలెం హరిజనవాడలో 60 ఇండ్లు నివి అయిపోయాయి కోటేపురం హరిజనవాడలో వంద ఇండ్లు కాలిపోగా, ఆ ఇండ్లలోని కుటుంబాలకు కుటుంబాలవారే కట్టుబట్టలతో బ్రతికి బయట పడినారు.

కూచిపూడిలో అగ్నిప్రమాదం... ఓలేరులో అగ్నిప్రమాదం...

(సశేషం)

73 వేల మంది సన్నకారు రైతులకు కేంద్రం సహాయం

నల్గొండ, శ్రీకాకుళం, కడప, విశాఖ జిల్లాలలో మూడేళ్ళ పథకం అమలు

మొదటి సంవత్సరంలో 37,200 మందికి పరపతి సౌకర్యాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి హైదరాబాద్, జూన్ 12 —

మూడు సంవత్సరాలపాటు రైతులకు ప్రత్యేకంగా సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పథకానికి నల్లగొండ, శ్రీకాకుళం, కడప, విశాఖపట్టణం జిల్లాలలో 73 వేల మంది రైతులను ఎన్నిక చేశారు.

1971-72 ప్రారంభమైన ఈ పథకం వల్ల మొదటి సంవత్సరంలో ఈ నాలుగు జిల్లాల రైతులకు 37 వేల 210 రూపాయల మేరకు సహాయం లభించినట్లుగా అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ప్రభుత్వం స్వల్పకాలిక ఋణాలు క్రింద 47 లక్షల రూపాయలు డిస్ట్రిక్ట్ ఋణాల క్రింద 8 లక్షలు మంజూరు చేసినట్లుకూడా ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ప్రయోగం ఎంతవరకు చేయాలనూ అన్నది ప్రధానమైన అంశంగా చేసుకొని, ఋణగ్రహీత పరపతిని అంచనా చేసుకొని అప్పులు ఇచ్చే పద్ధతిని మరింత సరళం చేయవలెనన్న దృష్టితో ప్రయోగం మరిన్ని చర్యలు గైకొనాలని ఆ ప్రతినిధి ఇంటర్వ్యూలో పేర్కొన్నారు

సన్నకారు రైతులు చేసే వ్యాపారం క్రింద ఈనాటివరకు నుంచి రైతులవారి పంటకు రకరకాల పేరులు చెప్పుకుని హామీలు ప్రకటనంగా అప్పులు ఇచ్చే పద్ధతికి పరిపక్వతలు కల్పించబడివుండే రైతులకు అప్పులు తేలిగా లభించవని కూడా ఆ ప్రతినిధి అన్నాడు.

మూడు పూటలమాట పక్కన ప్రకారం మిరపలు పూలు పండిస్తే ఆదిగినవన్నీ రైతు సన్నకారు రైతుల సంఖ్య అధికం అవుతుందని కూడా వ్యాఖ్యానించారు

రాష్ట్రంలో ని సన్నకారు రైతులకు పరపతి పనుపాయాలు చూపాలంటే ఒక కార్పొరేషన్ లాంటిది అవసరమని తాను భావిస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

1971-72 నుంచి ప్రారంభమయిన కేంద్ర ప్రభుత్వ పథకం ఒక విధంగా ప్రయోగాత్మక పథకమని. ఈ పథకం క్రింద వ్యవసాయ పనులు, వ్యవసాయ సాధనాలను ఏర్పాటు చేసికొనవచ్చునని అన్నారు.

ఈ పథకం క్రింద స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్యకాలిక ఋణాలు లభిస్తాయని వివరించారు.

ఇంతియాజ్-వాక్ శిఖరాగ్ర సభ

తప్పక జరుగుతుందని రక్షణ మంత్రి ప్రకటన

గోరఖ్‌పూర్, జూన్ 12 — ప్రధాని శ్రీమతి గాంధీ ఢాకాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ పాకిస్తాన్‌లో భారత దేశానికి వ్యతిరేకంగా పోస్టర్లు ప్రచురించినప్పటికీ ఇండియా-పాకిస్తాన్ మధ్య శిఖరాగ్ర సభ జరుగుతుందని భారత రక్షణశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ మొన్న ఇక్కడ అన్నారు.

కొంతకాలం నెలకొల్పడంలో భారతదేశ స్వాధీనంలో కృషి చేస్తుందని శ్రీ జగజీవన్‌రామ్ మొన్న ఇక్కడ వర్తకుల గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు.

ఢాకాలో జరిగిన వ్యాఖ్యల దృష్ట్యా శిఖరాగ్రసభను ఇంకా యా అనివేస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానం చెప్పారు. ఇండియాకు స్వంత సంప్రదాయాలు, వాగరికత వున్నాయని ఆయన అన్నారు.

తర్వాత ఇక్కడకు సమీపంలోవున్న ఫర్టిలైజర్ కర్మాగారంలో స్వాధీనం ఇచ్చేటంలో శ్రీ జగజీవన్‌రామ్ ప్రసంగిస్తూ, స్వల్ప బుద్ధిగల మనుష్యులు, ఇదా దేశాలు చేసిన వ్యాఖ్యలను ఇండియా పట్టించుకోదని అన్నారు. పాకిస్తాన్ తన సంబంధాలకు ఇండియా కృషి చేస్తుందని అన్నారు.

వాక్‌గా, మరో దేశంగా ఇండియాపై దాడి జరిపే ఎడంలో దాన్ని విజయవంతంగా తప్పుకొట్టడానికి సిద్ధంగావున్నట్టు ఆయన వివరించారు.

ముఖ్య గమనిక

"ఆంధ్రజ్యోతి" - ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధికి విరాళాలు వసూలు చేయడంలో విజయవాడలో బ్రహ్మయ్య అండ్ కంపెనీకి చెందిన శ్రీ ఎం. సుబ్బారావుగారు ఏకైక శ్రద్ధాసక్తులు చూపుతున్నారు. ఆయన ఇప్పటికే 3,278 రూపాయలు మేరకు విరాళాలను సేకరించారు. వాటికి సంబంధించిన దాతల పేర్లను, వారు ఇచ్చిన మొత్తాలను నిన్ననే ప్రచురించాము.

మీకాంగ్ డెల్టాలో అమెరికా సాగించిన మారణ హోమం

న్యూస్‌వీక్ రిపోర్ట్ కథనం

న్యూయార్క్, జూన్ 12 — 1968 లో దక్షిణ వియత్నాంలోని మీకాంగ్ డెల్టా ప్రాంతం అమెరికా సాగించిన యుద్ధంలో 5,000 మంది పౌరులు చనిపోయారు. దీనితో పోల్చితే మైలయ్‌లో జరిగిన మూకుమ్మడి హత్యాకాండ స్వల్పంగా కనిపిస్తుందని "న్యూస్ వీక్" అనే ప్రసిద్ధ అమెరికన్ వారపత్రిక విన్నవించింది.

ఈ పత్రిక తరచుగా నాలుగు సంవత్సరాలు వియత్నాంలో రిపోర్టరుగా పనిచేసిన టెడ్ సాల్టే ఇటీవలనే తిరిగి అమెరికా చేరుకున్నాడు. ఆయన ఈ విషయం ఒక వ్యాసంలో తెలిపాడు.

మీకాంగ్ డెల్టాలో అమెరికా సాగించిన మారణహోమం జిల్లాలలో ని కాంబోడియా రాష్ట్రంలో కేంద్రీకరించడం జరిగింది అయిన వ్రాశారు.

"స్పీడీ ఎక్స్‌ప్రెస్" అన్న మారుపేరుతో సాగించిన ఈ మారణ హోమం జయప్రదమైనట్లు అమెరికన్ అధికారులు చెప్పినదానిని ఇక్కడ ఉంచుతాడు.

ఆరబ్బులకు లిబియా గెరిల్లా యుద్ధ శిక్షణ

ప్రెసిడెంట్ గడాఫీ ప్రకటన

బీరూట్, జూన్ 12 — ఇజ్రాయిల్‌పై పరోక్షంగా పాలస్తీనియన్ గెరిల్లా ఉద్యమంలో పాల్గొనడానికి ముందుకు వచ్చే ఏ అరబ్బునైనా ప్రత్యేక శిక్షణ గరపగలమని లిబియా ప్రెసిడెంట్ కర్నల్ గడాఫీ నిన్న హామీ ఇచ్చారు.

ప్రజలకు వ్యతిరేకంగా పోరాడుతున్న దళం నివసించడానికి ఇప్పటికే తమ దేశం ఆయుధాలు అందజేస్తున్నదని గడాఫీ అన్నారు.

హనోయ్ ప్రాంతం పెద్ద జలవిద్యుత్ కేంద్రం ధ్వంసం

అమెరికా జరిపిన బాంబింగ్‌వల్ల

సైగాన్, జూన్ 12 — ఉత్తర వియత్నామ్‌లోని హనోయ్ ప్రాంతానికి ఎంతో ప్రయోజనకరమైన పెద్ద జలవిద్యుత్ కేంద్రాన్ని అమెరికన్ యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. ఈ విషయం అమెరికన్ అధికారులే ప్రకటించారు.

హనోయ్‌కి ఈశాన్యంగా 100 కిలోమీటర్ల దూరంలో వున్న పాంగ్‌చీ నదివద్ద నిర్మించిన లాంగ్‌చీ కర్మాగారం మొత్తం దేశం విద్యుత్శక్తి అవసరంలో 75 శాతం తీర్చగల కేంద్రం ఉత్తర వియత్నాంలో కల్లా ఇది పెద్ద విద్యుత్శక్తి కర్మాగారం అని చెబుతారు.

ఫిల్మ్ కెమెరామన్‌కు కాయాలు

మీదాన్ నుంచి పారిపోవుచూ అమెరికన్ బాంబుల దాడులు చేస్తున్న సందర్భంగా, ఆ దాడులను ఉత్తర వియత్నాం రైఫిల్స్ గుళ్ళకు ప్రతిదాడి సంభవించిన తలిగా అమెరికన్ ట్రాడ్‌కాస్టింగ్ కంపెనీకి చెందిన ఫిల్మ్ కెమెరామన్ ఒకడు తీవ్రంగా గాయపడ్డాడు.

మార్చి 30న కమ్యూనిస్టు దాడులు ప్రారంభమైన తరువాత గాయపడిన వత్రికా ప్రతినిధులలో ఈయన 10వ వాడు.

మూడు విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాంపై దాడికి వచ్చిన అమెరికన్ విమానాలలో మూడింటిని హనోయ్ దళాలు కిన్న కూల్చివేశాయి దీనితో ఇంతవరకు అమెరికా కోల్పోయిన విమానాల సంఖ్య 3,645కు పెరిగింది.

సైగాన్ సమీపాన గెరిల్లా స్థావరాలపై బాంబు దాడులు

దక్షిణ వియత్నాం రాజధాని సైగాన్‌కు 20 కిలోమీటర్ల దూరంలో కమ్యూనిస్టు సేనల స్థావరాలున్నట్లు అనుమానించబడిన ప్రాంతాలపై అమెరికా యుద్ధ విమానాలు భారీ ఎత్తున దాడులు జరిపాయి.

గత మూడేళ్లలో రాజధానికి సమీపంలో ఇంత పెద్ద ఎత్తున దాడులు సాగడం ఇదే ప్రథమం అని అమెరికన్ అధికారులు చెప్పారు.

దనాహోవా, క్యాంగ్‌ట్రి, హ్యూ, కోంటుమ్ పనీ పానకూడా దాడులు జరిగాయి.

విమాన ప్రమాదంలో అమెరికా ఉన్నతాధికారి మృతి

దక్షిణవియత్నాంలో అమెరికా ఉన్నత పౌర సహాయదాదులలో ఒకడైన జాన్ పాల్‌వాన్ విన్న హెలికాప్టర్ కూలి మరణించాడు.

ఈయన సెంట్రల్ హైలాండ్స్‌లో సంకులపురంలో వున్న కొంటుమ్ నగరానికి వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది

ఒరిస్సా సమస్యపై కాంగ్రెస్ సి. బి. నిర్ణయంపట్ల హర్షం

ప్రముఖుల వ్యాఖ్యలు

భువనేశ్వర్, జూన్ 12 — వ్యవస్థీకరణ త్వరలో ఒరిస్సాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర శాసనసభా పార్టీ నాయకత్వం సమస్యను పరిష్కరించేందుకై ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను ఒరిస్సా పంపాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు.

రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షం నాయకుడు శ్రీ వినాయక్ అచార్య (కాం) మాట్లాడుతూ "బోర్డు నిర్ణయాన్ని, అధిష్ఠానవర్గం నిర్ణయాన్ని మేము పాటిస్తాం" అన్నాడు.

"అధిష్ఠానవర్గం తీసుకునే ఏ నిర్ణయమైన మేము అంగీకరిస్తాం" అని ముఖ్యమంత్రి పదవి ఆశించిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బంకా బిహారీ దాస్ అన్నాడు.

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ బ్రజ్ మోహన్ మహంతీ "బోర్డు నిర్ణయాలు పూర్తి వివరాలు అందేవరకు" వ్యాఖ్యానించ నిరాకరించారు.

ఉత్కళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ వ్యాఖ్యానిస్తూ "నూతనమైన స్వల్పకాలిక ఆదేశాలు ఇందిరా ప్రక్కకు నెట్టేందుకు తాను గర్వపడుతున్నానని అన్నారు.

యాసర్ అరాఫత్ పర్యటన

తమ పోరాటం ఆగదు

కైరో, జూన్ 12 — పాలస్తీనా విముక్తి సంస్థ నాయకుడు యాసర్ అరాఫత్ ఈ నెల 15 తేదీ నుంచి ఇరాక్ పర్యటిస్తారు. ఇరాక్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఆయన ఇరాక్ పర్యటిస్తారు. ఇరాక్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఆయన ఇరాక్ పర్యటిస్తారు. ఇరాక్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఆయన ఇరాక్ పర్యటిస్తారు.

ప్రాంతీయ భాషలలో కాలేజిస్థాయి పాఠ్య పుస్తకాల ప్రచురణ

—కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సూచన

న్యూఢిల్లీ, జూన్ 12—

విశ్వవిద్యాలయం స్థాయిలో ప్రతిముఖ్య పాఠ్యాంశంలో కనీసం ఒక పుస్తకం ప్రాంతీయ భాషలలో వెలువరించడానికి ఎక్కువ కృషి చేయవలసిందని కేంద్ర విద్యా శాఖ కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్ రాష్ట్రాల విద్యా శాఖ డైరెక్టర్లను కోరారు.

ఇలా పాఠ్యపుస్తకాలను వెలువరించడం పోతే యూనివర్సిటీ స్థాయిలో ప్రాంతీయ భాషను బోధనాభాషగా ఉపయోగించాలన్న సిద్ధాంతం ఎంతవరకు సఫలమైందో అంతవరకే యత్నం సాధ్యంకావని వివరించాడు.

హిందీ, తదితర ప్రాంతీయ భాషలలో యూనివర్సిటీస్థాయి పుస్తకాలను ప్రచురించే విషయమై కేంద్రం, రాష్ట్రాల విద్యాశాఖల డైరెక్టర్ల సమావేశాన్ని ఏర్పాటుచేయగా హరిషుదేశింది మాట్లాడుతూ ఆయన అలా అన్నాడు.

ప్రాంతీయ భాషలలో పుస్తకాలను ప్రచురించే విషయంలో ఎటువంటి అభివృద్ధి సాధించలేదని, నాణ్యత ప్రణాళికలో ఇందుకోసం ఎక్కడికోట్ల రూపాయలు కేటాయించగా మొదటి మూడేళ్ళలో 2 కోట్ల 50 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు అయినట్లు పేర్కొన్నాడు.

అంతేకాకుండా వివిధ రాష్ట్రాలలో అభివృద్ధికూడా సమానంగా లేదని ప్రాంతీయ భాషల పాఠ్య పుస్తకాలకై కేటాయించిన సొమ్ములో 30 శాతం మాత్రమే ఖర్చు అయినట్లు ఆయన వ్యాఖ్యానించాడు.

అభివృద్ధిని లెక్కకట్టడానికి గీటురాళ్ళు వినియోగం అన్నదే సరైన సూచిక కాకపోయినా యూనివర్సిటీ స్థాయిలో విద్యాబోధన ప్రాంతీయ భాషలనే జరగాలన్న సిద్ధాంతంపై పునరాలోచన అవసరమని, ఈ విషయమై బహిరంగమైన చర్చ అవసరమన్న అభిప్రాయం ప్రణాళికలో వెల్లడించిందని కూడా శ్రీ సింగ్ వివరించాడు.

ప్రభుత్వాగ్రేకొన్న నిర్ణయానికి దేశవ్యాప్తమైన మద్దతు లభించకపోతే అయిదవ ప్రణాళిక ఈ విధానానికి సముచిత స్థానం లభించలేదని అన్నాడు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో తరిగి దొంగతనం?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12— అపురూప కళా ఖజానాల నిలయం సాలార్‌జంగ్ మ్యూజియంలో గత నెలలో మాయమైన వర్ణచిత్రాలపై పోలీసుల దర్యాప్తు పూర్తికాక మునుపే వేసు సాలార్‌జంగ్ మ్యూజియంలో మరొక గదులకు వేసిన సీళ్ళు తెరవడం వుండడంతో మ్యూజియం దొంగతనంలో కొత్త పరిణామాలకు మలుపు తిరిగింది.

ఈ ఉదయం పరిగణలకు మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగులు డ్యూటీలో చేరడానికి రాగా, తాము గత సాయంత్రం వేసిన సీళ్ళు తెరవడం, సంతకం చేసి, తిరువులకు అంటించిన కాగితాలు చిందరవందర పుట్టుట కనుగొన్నారు. వారి తెగమించి, ఉద్యోగులు డ్యూటీలో చేరడానికి నిరాకరించారు.

తత్ఫలితంగా సాలార్‌జంగ్ మ్యూజియం వేసు మూసివేయడం జరిగింది.

ఈ సంఘటనపై ఇంతవరకు మ్యూజియం అధికారులు నుంచి ఫిర్యాదు లేమి రాలేదని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపుతున్నారు.

మాయమైన వర్ణచిత్రాల ఆచూకీ తెలుసుకొనడానికి పోలీసు అధికారుల బృందం ఒకటి ఢిల్లీకి వెళ్ళినట్లు కూడా ఆయన తెలియజేశారు.

ఉద్యోగుల నాయకుల సమక్షంలో సీళ్ళు తెరవబడివున్న గదులను తనిఖీ చేయడానికి డైరెక్టర్ బ్యాత్ వహించాలని ఉద్యోగులు చేసిన సూచనను డైరెక్టర్ నిరాకరించినట్లు సాలార్‌జంగ్ మ్యూజియం మూడవ, నాల్గవ తరగతుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. రాజ్ ప్రసాద్ ఈ సాయంత్రం పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

సీళ్ళు తెరవబడి వున్న సంఘటనపై అభిప్రాయాలను సేకరించడానికి డైరెక్టరును స్వయంగా కలుసుకొనడానికి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి ప్రయత్నించగా, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం. కె. అయ్యంగార్ నిరాకరించాడు.

ఆయన కూడా తన అభిప్రాయాలను తెలపడానికి నిరాకరించాడు.

డైరెక్టర్ డాక్టర్ సత్యప్రకాష్ ఫోను ద్వారా మాట్లాడడానికి కూడా వీలు చిక్కలేదు. ఆఫీసు గాని, ఇంటిలోగాని లేనట్లు తెలియజేయడం జరిగింది.

వెండి వస్తువులుగాని, బంగారు సాహిత్యం గల బీరువాలు, మ్యూజియం కీపరు గదులు, కార్యాలయాలు దాచివుంచిన గదులకు చెందిన సీళ్ళు విప్పబడివున్నట్లు తెలుస్తున్నది.

మ్యూజియం భవనాల మూడు అంతస్తులలోనూ, కొన్ని గదుల సీళ్ళు తెరచి వున్నట్లు కనుగొనడం జరిగింది.

ఈ రోజు ఉదయం 10 గంటలకు డ్యూటీలో చేరడానికాగా తమ పనిచేస్తున్న బుకింగ్ కౌంటర్ తాళాలు సీళ్ళు విప్పబడి ఉన్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ రాజ్ ప్రసాద్ తెలియజేశాడు.

తాను ఈ విషయాన్ని డైరెక్టర్, సెక్యూరిటీ ఆఫీసర్ దృష్టికి తీసుకొన్నానని, డ్యూటీలో చేరండి, తరువాత విచారణ అనే భరోసాతో వారు సమాధానాలు ఇచ్చారని ఆయన తెలియజేశాడు.

గత సాయంత్రం నాలుగు గంటలకు తమ తమ గదులకు సీళ్ళువేసి, డ్యూటీ దిగడం జరిగిందని, అప్పటివుంచి నేటి ఉదయం ఎనిమిది గంటలవరకు నాలుగు జట్ల కావలాదారులు మారారని నాలుగవజట్టు ఈ ఉదయం ఆరు గంటలకు డ్యూటీలో చేరగా, కొన్ని గదుల సీళ్ళు తెరవబడివున్నట్లు సంఘాధ్యక్షుడు తెలియజేశాడు.

హైదరాబాద్‌లో చక్కెర కోటా పెంపుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12— హైదరాబాద్ నగరంలో ప్రతి కుటుంబానికి ఎంతదారు కోటా నాలుగు కిలోలు నెలకు ఎక్కువ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది వెంటనే అమలులోకి వస్తుందని సివిల్ సప్లయిస్ డైరెక్టరు శ్రీ టి. ఎస్. బాఫేలు తెలియజేశారు.

నేటి మధ్యాహ్నం "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ, తలకు ఒక కిలోచొప్పున నగరంలో కుటుంబానికి గరిష్ఠ కోటా అనుకిలోలు ఇస్తున్నారని ఇప్పుడు ఆ గరిష్ఠపరిమితిని 10 కిలోలకు పెంచినట్లు ఆయనచెప్పారు.

కాగా హోల్డర్ల అవసరాలను తీర్చడానికి సరిపడ్డా చక్కెర నగరం వుందని అయుహామీఇస్తూ 23 లక్షల జనాభాకు 3 లక్షల సంతదారు కార్డులను సరఫరా చేసినట్లు శ్రీ బాఫేలు చెప్పారు.

గొడవర్రులో నాల్గున్నర పుట్ల ధాన్యం అగ్నిపాలుకాగా అంతులేని దుఃఖంలో మునిగిన కాగితపు సుబ్బమ్మ

రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు

(1 వ పేజీ తరువాయి)

కాలరీలో పనిచేసే ఒక కార్మికుని భార్యకు శరీరమంతా కాలిపోయింది. చికిత్స నిమిత్తం ఆమెను కాలరీ ఆస్పత్రిలో చేర్చారు. కాని ఫలితం లేకపోయింది. రాధమ్మ అనే పేరుగల ఆ స్త్రీ ఆస్పత్రిలో మరణించింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. జోసెఫ్ కేసు నమోదు చేసుకున్నారు.

రావికంపాడులో అగ్నిప్రమాదం

15 గిరిజన గృహాలు బూడిదపాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జూన్ 12— బూర్గంపాడు తాలూకాలోని రావికంపాడు గ్రామంలో ఈ నెల 10 వ తేదీ సాయంత్రం సంభవించిన అగ్నిప్రమాదంలో 15 గిరిజన గృహాలు తగులబడి పోయాయి, 90 బస్తాల బియ్యం, మిరపకాయలు వగైరా బూడిదపాలయ్యాయి. నష్టం 40 వేల రూపాయలు వుంటుందని అంచనా.

గిరిజన గ్రామం పూర్తిగా దగ్ధం

సుమారు గిరిజన గ్రామంలో పున్న నలభై ఇండ్లలో ఒక ఇల్లు మినహా మొత్తం ఇళ్ళన్నీ అగ్నిప్రమాదం తగులబడిపోయాయి. నష్టం 30 వేల రూపాయల వరకు వుంటుందని అంచనా. కొత్తగూడెంలో వున్న ఫైర్ ఇంజను అదే సమయంలో చంద్రగొండలో అగ్ని విరుగడంలో నిమగ్నమై వున్నందున రెండు అగ్నిప్రమాదాలకు ఫైర్ ఇంజన్ రాలేదు.

విజయవాడలో అగ్నిప్రమాదం

ఒకే ఇల్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 12— విజయవాడలో నేటి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఒకే ఒక్కచోట అగ్నిప్రమాదం జరిగింది.

కొత్తపేటలో కొత్తమ్మవారి గుడివద్ద ఒక ఇంటికి నిప్పంటుకొనగా అగ్నిమాపక దళం వాడ వెంటనే వచ్చి ఆర్పివేశారు.

విస్సన్నపేటలో అగ్నిప్రమాదం

విస్సన్నపేటలోను, రామాపురంలోనూ నేడు అగ్ని ప్రమాదం జరిగిందని విజయవాడ నుంచి అగ్నిమాపక యంత్రాలను పంపవలసివచ్చిందని మాజీమంత్రి గుడివాడ, బందరు పట్టణాలనుంచి విజయవాడ అగ్నిమాపక అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాని యంత్రాల కొరతవల్ల పంపలేదని డివిజనల్ ఫైరు కార్యాలయంవారు తెలిపారు.

పిఠాపురం తాలూకాలో రెండు అగ్నిప్రమాదాలు

550 ఇళ్ళు దగ్ధం; ఇద్దరి మృతి

పిఠాపురం, జూన్ 12—

పిఠాపురం తాలూకాలో ఒకే రోజున రెండు ఘోర అగ్నిప్రమాదాలు జరిగాయి ఎనిమిది ఉదయం 11 గంటలకు పిఠాపురంకు అరు మైళ్ళ దూరంలో వున్న చేబ్రోలు గ్రామంలో హరిజనపేట, అడుదితి పేటలో సుమారు 150 ఇండు అగ్నికి ఆహుతి అయినాయి సుమారు 220 పశువులు దాదు నిర్వాసితులయారు.

అదేరోజున రాత్రి గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు 400 ఇండ్లు భస్మమైనాయి. సుమారు 450 కుటుంబాలు నిరాశ్రయులైనారు. ఈ అగ్నిప్రమాదంవలన రెండు లక్షల రూపాయలు నష్టమైనట్లు అంచనా. ఒక స్త్రీ, ఒక పసిపిల్లవాడు వెంటనే మరణించారు. ఇద్దరు పశువులు, ఒక స్త్రీ గాయపడ్డారు, వారిని కాకినాడ జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

ప్రమాద స్థలాలకు పిఠాపురం శాసనసభ్యుడు శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణమూర్తి, కాకినాడ ఆర్. డి. వో., కాకినాడ ఫైర్ స్టేషన్ అధికారి, పి. డి. వో., సమితి ప్రెసిడెంటు శ్రీ అనిశెట్టి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంటు శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణ మొదలగు ప్రముఖులు సందర్శించారు. ప్రభుత్వం వెంటనే అవసరమైన సహాయము అందించవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు.

మన్నవలో 150 ఇళ్లు పరశురామప్రీతి

బొంబాయి, జూన్ 12— మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఉపరకాళ వ్యాధివల్ల అస్వస్థతతో వున్నారు.

రాష్ట్రం బడ్జెట్‌కు కనీస రూపం ఇవ్వడానికి నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశానికి ఆయన హాజరుకాలేక పోయారు.

శ్రీ పి. వి. ఇంటి ఎదుట కార్మిక నాయకుని ధరణ

హైదరాబాద్, జూన్ 12— ఆర్. టి. సి. వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తిని పురస్కరించుకొని కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ పి. రామమోహనరావు నేటి నుంచి ముఖ్యమంత్రి నివాస గృహం ఎదుట ధరణ ప్రారంభించారు.

వేతనాలను సవరించాలని, కరవు భత్యాన్ని జీవన వ్యయ సూచిక ప్రకారం ఇస్తూ కనీసం 200 రూపాయల జీతం ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు.

తేలికవాయిదాల ప్రకారం ఓవర్ డ్రాఫ్టుల చెల్లింపు

ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తికి కేంద్రం సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 12—

తేలిక వాయిదాలపై ఓవర్ డ్రాఫ్టులను చెల్లించి వేయగలమన్న రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించినట్టు నే దిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఈ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీ నాటికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ఓవర్ డ్రాఫ్టు మొత్తం 92 కోట్ల 61 లక్షలు, ఈ మొత్తాన్ని సర్దుబాటు చేయడానికిగాను కేంద్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకికి కొంత మొత్తం ఇచ్చింది.

రిజర్వు బ్యాంకికి ఇచ్చిన సాధారణ వ్యయం మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సర్దుబాటు చేయవలసి వుందని, ఈ మొత్తాన్ని తేలిక వాయిదాలలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించివేయడానికి కేంద్రం సమ్మతించినట్టు తెలుస్తున్నది.

ఆర్థిక ప్రణాళిక రెవిన్యూ శాఖకు చెందిన అధికారులు ఈ నెలాఖరులో ఢిల్లీ వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ప్రణాళిక, ఓవర్ డ్రాఫ్టు సమస్య, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో కేంద్రం సహాయం చేయగల అవకాశం రాష్ట్ర ప్రభుత్వం అంతరంగిక వనరులకు సంధించి చేసిన అంశాలపై చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీలో వున్నారు. రాష్ట్ర వార్షిక ప్రణాళికకు కేంద్రం చేయతగు సహాయంపై కేంద్ర నాయకులతో చర్చించగలరని ఆశిస్తున్నారు.

రాష్ట్ర వార్షిక ప్రణాళికలో ఎప్పటికే సిద్ధంగా వున్నట్టు పూరించడానికిగాను కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున సహాయం చేయవలసి వుంది.

రాష్ట్ర అభివృద్ధి కుంటుపడకుండా వుండాలంటే వార్షిక బడ్జెట్ 105 కోట్లు వుండితీరాలని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నది.

అయితే మంత్రివర్గం కడపటి సమావేశంలో 96 కోట్ల రూపాయలవరకు వార్షిక ప్రణాళికను మదింపుచేయడానికి సిద్ధమైంది.

జూన్ 23 వ తేదీన వార్షిక బడ్జెట్‌తో శాసనసభ సమావేశం కావడంవలన కేంద్ర ప్రభుత్వం తాను చేయబోయే సహాయం ఎంత జూన్ 22 వ తేదీలోగానే తెలియజేయాలి.

శ్రీ వి. పి. నాయక్‌కు అస్వస్థత

బొంబాయి, జూన్ 12 — మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఉపరకాళ వ్యాధివల్ల అస్వస్థతతో వున్నారు.

రాష్ట్రం బడ్జెట్‌కు కనీస రూపం ఇవ్వడానికి నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశానికి ఆయన హాజరుకాలేక పోయారు.

రెండు పశువుల సష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, జూన్ 12 — ఇక్కడకు సుమారు అరుమైళ్ళ దూరంలోగల మన్నవ హరిజనవాడలో నిన్న సుమారు 150 ఇళ్ళు పరశురామప్రీతి కాగా సుమారు వెయ్యి మంది నిరాశ్రయులైనారు

ఇవి రూపాయల ఆస్తి నష్టమైందని అంచనా.

వడ్డిముక్కలలో

వడ్డిముక్కలలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో ఎనుపుళ్ళలతో సహా అయిదు పూరిళ్ళు దగ్ధమయాయి

వడ్డిముక్కల ఇక్కడకు రెండు మైళ్ళ దూరానగల గ్రామం,

కొండబలువారి పాలెం

ఇక్కడకు పదిమైళ్ళ దూరానగల కొండబలువారిపాలెం గ్రామంలో శనివారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో అయిదు ఇళ్ళు, పెక్కు గడ్డివాములు దగ్ధమైనాయి

నిట్ట కొరతవల్ల మన్నవ గ్రామంలో మంటలు అర్పడం దుస్తరమైంది. రెండు పశువులు మరణించాయి.

కాకినాడ సమీపంలో 200 ఇళ్ళు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జూన్ 12— ఇంతవరకు జరిగిన అగ్ని ప్రమాదాలవల్ల కొంతగొడుపోయి, కన్నీటి మన్నీటిగా విలపిస్తున్న బాధితుల కన్నీటి తడి ఆరిందో లేదో కాని ఇక్కడకు 16 మైళ్ళ దూరంలోగల చేబ్రోలులో 206 లకు పైగా ఇళ్లు కాలిపోయినట్టు తెలుస్తున్నది.

రాత్రి, చేబ్రోలులో అగ్నిబాధితులకు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. సింహాచలరాజు వెళ్ళగా, ఆ వస్తు దే చేబ్రోలులో ఇండు తగులబడినాయి.

మండలంనుంచి తప్పించుకొనడానికి భయభ్రాంతితో పరుగులు పెట్టిన ఒక గర్భవతి సుఖ ప్రసూతి అయింది.

ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం

కేంద్ర మంత్రిణి శ్రీమతి నందినీ సత్పతి ఎన్నిక కాగల అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 11—

కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రిణి శ్రీమతి నందినీ సత్పతి ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకురాలుగా ఎన్నిక కాగల అవకాశం వుందని తెలుస్తున్నది.

శ్రీ బిజూ పట్నాయక్ ఆదర్శ స్థానే ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి కొత్త నాయకుని ఎన్నుకోవాలని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

ఈ సందర్భంలో శ్రీమతి నందినీసత్పతి ఒరిస్సా నాయకత్వం స్వీకరించడంవల్ల కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సుముఖతను వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి సత్పతి ఒరిస్సా పార్టీ నాయకత్వం స్వీకరించడంవల్ల పార్టీ సభ్యులలో గణనీయమైనవర్గం సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది.

కొత్త నాయకుని వచ్చే మంగళవారం నాడు ఎన్నుకొనవచ్చు.

శ్రీ బిజు పట్నాయక్ హర్షం

భువనేశ్వర్, జూన్ 11— రద్దు అయిన ఉత్కళ కాంగ్రెసు నాయకులు శ్రీ బిజు పట్నాయక్ కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ వారి నిర్ణయంపట్ల హర్షం ప్రకటించారు.

ఉత్కళ కాంగ్రెసు సభ్యులను కాంగ్రెసులో చేర్చుకొనడానికి బోర్డు సమ్మతించింది. పార్టీక విభేదాలకు అతీతంగా ప్రవాని నిర్ణయం గైకొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉత్కళ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ నీలమణి రౌతరాయ్ కూడా హర్షం ప్రకటించారు.

ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కొత్త నాయకుడు

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 11— ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కొత్త నాయకుని ఏకాభిప్రాయంగా ఎన్నుకొనడం జరుగగలదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ అన్నారు.

కాంగ్రెసు శాసనసభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకొన్న తరువాత ఎన్నికలు నామరహితంగా జరుగగలవని ఆయన అన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రిగా "ఆయన లేదా ఆమె" కాగలరా అని పత్రికావారు ప్రశ్నించగా "ఆయన, ఆమె పదవులనే ఆమె కూడా వున్నదు" అని అన్నారు.

శ్రీ యాదవ్‌ను సంప్రదించని పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11— ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యశ్వంత్ యాదవ్‌ను భువనేశ్వర్ పంపాలని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

శ్రీ యాదవ్ రేపు భువనేశ్వర్ వెళతారు.

ఉత్కళ్ కాంగ్రెసు వాదులను కాంగ్రెసులో చేర్చుకొనడానికి పార్లమెంటరీ బోర్డు అంగీకరించింది.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశానికి ప్రధాని ఇందిరా గాంధీ, శ్రీ జగ్‌జీవన్ రామ్, శ్రీ దేవరాజ్, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ, శ్రీ యాదవ్ హాజరయ్యారు.

హర్యానాసంబంధ ఒరిస్సాలో కాంగ్రెసు ప్రదుత్వం ఎన్నుట అవకాశాలను గురించి శ్రీ యాదవ్ పరిశీలిస్తారు.

ఉత్కళ్ కాంగ్రెసు నాయకులు శ్రీ బిజూ పట్నాయక్‌సు జరిగి కాంగ్రెసులో చేర్చుకొనగలరా అని అడిగిన ప్రశ్నకు శ్రీ యశ్వంత్ యాదవ్ సమాధానం చెబుతూ, "అయిన కాంగ్రెసులో చేరగోరితే, ఆ విషయం మేము పరిశీలించగలము" అని అన్నారు. శ్రీ పట్నాయక్‌సు అను సంబంధాలపాటు కాంగ్రెసునుంచి నిష్కాసించారు.

స్వతంత్ర పార్టీనుంచి రాజీనామా చేసిన శాసనసభ్యులు, డార్థర్ పార్టీ శాసనసభ్యులు కూడా కాంగ్రెసులో చేర్చుకొనాలని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

కాబూల్, జూన్ 11— భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి జూలై 10 తేదీన ఆఫ్ఘనిస్తాన్ సందర్శిస్తారు.

ఉపాధికల్పనకు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో వైఫల్యం

న్యూఢిల్లీ, జూన్ 11—

దేశంలో గ్రామీణ ప్రాంతాలలోను, విద్యావంతులైన యువకులకు ఉపాధి కల్పించడానికి 1970-71 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు అందుకోసం కేటాయించిన విధులను ఉపయోగించుకొనడంలో విఫలమైనవి.

ఆ పథకాలకు కేటాయించిన మొత్తంలో ఎక్కువ భాగం మిగిలిపోయింది. ఈ డబ్బును తక్షణ ప్రణాళిక మిగిలిన కాలంలో ఖర్చుచేయవలసి వున్నదని అధికారుల లెక్కలవల్ల తెలియవచ్చింది.

తరచు దుర్భిక్షానికి గురియైన ప్రాంతాలకు నిర్దేశించిన కార్యక్రమాలను దేశంలో వివిధ ప్రాంతాలలో 54 జిల్లాలలో ప్రవేశపెట్టారు.

గ్రామీణ ప్రాంతాలలో పని నిర్మాణానికి ఈ పథకాలను ఉద్దేశించారు. గ్రామీణ ప్రాంతాలలో కార్మికులకు ఉపాధి కల్పించడం, వ్యవసాయోత్పత్తి పెంచడం ఈ పథకాల ప్రధాన లక్ష్యం.

రామ్‌బా అమూర్ ధాపా

కళ్యాణ్‌పూర్, జూన్ 12— రామ్‌బా అమూర్ ధాపా కలకత్తా నేపాలీ కొత్త కౌన్సిలర్‌గా జరిగిన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు విడికాంగ్ లామా ప్రకటించింది.

విజయవాడలో అగ్నిప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 11— నేటి సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో కనూరిపేటలో ఒక పెంకుటిల్లు, రెండు తాటాకు ఇళ్ళు తగులబడినాయి

అజిత్‌సింగ్ నగరంలో ఉదయం 9.30 గంటలకు రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయి.

ఉదయం ఎనిమిది గంటలకు పటమటలో జరిగిన ప్రమాదంలో ఒక ఇల్లు, గడ్డివామికి నిప్పంటుకొంది

సాయంత్రం గవర్నరుపేటలో కమ్మ హోటల్ వద్ద ఒక గడ్డివామికి నిప్పంటుకొంది. గవర్నరుపేటలో అగ్నిప్రమాదం జరగడం ఇది ప్రథమం.

ఐ. ఎన్. టి. యు. సి. లో చీలిక

కొత్త కార్మిక సంస్థ ఏర్పాటు

బరోడా, జూన్ 11— ఐ. ఎన్. టి. యు. సి. నుంచి చీలిపోయిన వర్గం నేడు "నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్" పేరుతో కొత్త సంస్థను ఏర్పాటు చేశారు.

జాతీయ స్థాయిలో కార్మికులను ఈ సంస్థ సమీకరిస్తుంది.

ఈ సంస్థకు మాజీ ఐ.ఎన్.టి.యు.సి నాయకులు శ్రీ శ్యామ్‌ప్రసాద్ వాసవదా (ఎం. పి.) ప్రారంభోత్సవం చేశారు.

కొత్త వార్తా ఉపగ్రహం

కేప్‌కెనెడీ, జూన్ 11— వచ్చే మంగళవారంనాడు కొత్త అంతర్జాతీయ వార్తా ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. జపాన్, ఆస్ట్రేలియా మొదలుకొని ప్రపంచ వరకు వివిధ దేశాలమధ్య రోదసి వార్తా సౌకర్యాలను గణనీయంగా పెంపొందించడం ఈ ప్రయోగం ప్రధాన లక్ష్యం. ఈ మాదిరి ఉపగ్రహాలలో ఇది రెండవది, అట్లాస్ సెంటార్ రాకెట్ సహాయంతో ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు, ఇది హిందూమహాసముద్రం మీద సుమారు 35,000 కిలోమీటర్ల ఎత్తున స్థిరమైన కక్ష్యలో ప్రవేశిస్తుంది.

వైగాన్, జూన్ 11— దక్షిణ వియత్నాం రాజధాని సైగాన్‌కు అతి చేరువ వరకు కమ్యూనిస్టు దళాలు వచ్చాయి

సైగాన్ సమీపంలోని కమ్యూనిస్టు స్థావరాలపై అమెరికా బాంబుల్లు దాడి చేశాయి.

జైపూర్‌లో జనసంఘ ప్రదర్శకులపై పోలీసుల లాఠీచార్జి

ఆకాశవాణి కేంద్రం ఎదుట

జైపూర్, జూన్ 11— ఆకాశవాణిని స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా మార్చాలని కోరుతూ ఇక్కడి ప్రదర్శనలు జరుపుతున్న జనసంఘ కార్యకర్తలపై నేడు పోలీసులు లాఠీచార్జి జరిపారు.

లాఠీచార్జిలో అయిదుగురికి గాయాలు తగిలినట్లు అధికారవర్గాలు తెలియజేశాయి. ప్రదర్శకులు రాళ్ళు విసరిన పరిస్థితిలో అప్పుడు పోలీసులు అయిదుగురికి గాయాలు తగిలాయి.

ప్రదర్శకులు ఇక్కడి రేడియో స్టేషన్ గేటు తలుపులు పగులగొట్టి స్టూడియోపై పట్టాలని ప్రయత్నించడంలో పోలీసులు లాఠీచార్జి జరిపారు.

తర్వాత వారు ఇయుపుల్ని విచ్చిన్నం కూర్చొని, తమ కోర్కెల పత్రాన్ని స్టేషను డైరెక్టరుకు సమర్పించారు.

దండీపుర్, జమ్మూ కేంద్రాలలో కూడా జనసంఘ ప్రదర్శకులు ఇదే విధంగా ప్రదర్శనలు జరిపారు. దండీపురలో ప్రదర్శన జరిపిన 200 మంది కార్యకర్తలలో వందమంది స్త్రీలు.

పంజాబ్‌లో పెక్కుమంది పాక్ గూఢచార్లు పట్టివేత

చండీఘర్, జూన్ 11— ఇండియాతో యుద్ధంలో పాకిస్తాన్ ఓడిపోయిన తర్వాత ఆ దేశపు గూఢచారి సంస్థలు తీవ్రవాదులతో జరుపుతున్న కార్యకలాపాలలో భాగంగా పెక్కుమంది గూఢచారులను, ఏజంట్లను సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్‌కు పంపడం జరుగుతున్నది.

యుద్ధానంతరం పంజాబ్ పోలీసులు 22 మంది పాకిస్తాన్ గూఢచారులను, ఏజెంట్లను అరెస్టు చేశారు. సిఖ్కులను, హిందువులకు మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం పెక్కు పోస్టర్లను, పంజాబ్ వంతెనలను, కీలక మైన రోడ్లను తెలియజేసే మ్యాపులను ఇతర విందాపూరితమైన కరపత్రాలను వారినుంచి స్వాధీనం చేసికొన్నారు.

అరెస్టు అయినవారిలో నలుగురు పాకిస్తాన్ జాతీయులు, మిగిలినవారు పాకిస్తాన్ ఏజెంట్లు.

న్యూఢిల్లీలో అమెరికా ఎంబసీ వద్ద నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 11— వియత్నాం యుద్ధాన్ని విస్తృతంచేయడానికి అమెరికా తీసికొన్న దుర్మార్గపర్వ నిరసనగా ఇక్కడ అమెరికా ఎంబసీ వెలుపల కొందరు బాలల సమితులు సుమారుమందికిపైగా ప్రదర్శన జరిపారు.

ప్రదర్శకులు తర్వాత ఎంబసీ అధికారులకు ఒక మెమొరాండం అందజేశారు.

వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా పిందిగా ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్‌కు మెమొరాండం కోరింది.

డబ్లిన్‌లోని పశ్చిమ జర్మని దౌత్యకార్యాలయంలో పేలుడు

డబ్లిన్, జూన్ 11— డబ్లిన్‌లోని పశ్చిమ జర్మనీ దౌత్యకార్యాలయంముందు గురువారాత్రి బాంబు పేలుడు సంభవించగా విపరీతంగా నష్టం వాటిల్లినది.

ఈ బాంబును ఆ భవనం పరిసరాలలో వుంచారు. ఇది ప్రేరేపిస్తుంది భవనంలో 75 సంవత్సరాల వయస్సుగల వ్యక్తిని ఆస్పత్రి

పశ్చిమగోదావరిజిల్లాలో 30 లక్షల ఆస్తి నష్టం

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాలలో సంభవించినట్టు మంత్రి శ్రీ కృష్ణారావు వెల్లడి

విజయవాడ, జూన్ 11—

పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలలో 30 లక్షల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్టు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు సమర్పించిన ఒప్పేదికమీద, 15 వందల కుటుంబాలు నిర్వాసితులయినట్టి, కొన్ని కుటుంబాలు ముగ్గురు తనిపోయినట్టు కూడా ఆయన చెప్పారు.

ఎలూరు పట్టణంలో 500 ఇళ్ళు భస్మీపటలం అయినట్టు వివేదికలో తెలియజేశారు.

విజయవాడలో అగ్నిబాధితులకు అమలు జరుగుతున్న సత్వరి సహాయక కార్యక్రమాలు అమలుజరపాలని మంత్రి అక్కడి అధికారులకు సలహా ఇచ్చారు.

వణుకూరు

విజయవాడ, జూన్ 11— వణుకూరులో నేటి మధ్యాహ్నం మరణించినట్టు ఇతర రాష్ట్రాలతో వున్న వివాదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది

ట్రిబ్యునల్‌తో సమిత్తం లేకుండా గోదావరి జలాల వివాదాన్ని ఆంధ్రప్రదేశ్‌తో సంప్రతించి పరిష్కరించుకొనాలని కూడా మహారాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్నది.

ఈ సందర్భంగా వచ్చే 29వ తేదీన శ్రీనగర్‌లో జరిగే రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో సంప్రతింపులు ప్రారంభంకావచ్చు

గోదావరి జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో సంప్రతింపులు జరపడానికి తాను సిద్ధంగా వున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ప్రకటించారు.

కృష్ణా నది జలాల వివాదంలో విచారణ దాదాపు తుదిదశకు చేరింది. అందుచేత ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాల సంప్రతింపులు జరపడం సాధ్యంకాదని తెలుస్తున్నది.

గోదావరి నదీజలాల వివాదం

ఆంధ్రతో సంప్రతింపులకు మహారాష్ట్ర సంసిద్ధత

బొంబాయి, జూన్ 11— ప్రధాని అదే శించినట్టు ఇతర రాష్ట్రాలతో వున్న వివాదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది

ట్రిబ్యునల్‌తో సమిత్తం లేకుండా గోదావరి జలాల వివాదాన్ని ఆంధ్రప్రదేశ్‌తో సంప్రతించి పరిష్కరించుకొనాలని కూడా మహారాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్నది.

ఈ సందర్భంగా వచ్చే 29వ తేదీన శ్రీనగర్‌లో జరిగే రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో సంప్రతింపులు ప్రారంభంకావచ్చు

గోదావరి జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో సంప్రతింపులు జరపడానికి తాను సిద్ధంగా వున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ప్రకటించారు.

కృష్ణా నది జలాల వివాదంలో విచారణ దాదాపు తుదిదశకు చేరింది. అందుచేత ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాల సంప్రతింపులు జరపడం సాధ్యంకాదని తెలుస్తున్నది.

కేరళ ఫ్రంటులో విభేదాలు

పరస్పరం ఆరోపణలు

కొచ్చిన్, జూన్ 11— కేరళలో కమ్యూనిస్టుల నాయకత్వంవున్న అయిదు పార్టీల మిశ్రమ ప్రభుత్వంలోని ప్రధాన భాగస్వాముల మధ్య విభేదాలు వున్నట్టు వినబడుచున్నవి. కాంగ్రెసు మంత్రులు కాబినెట్‌లో కొన్ని ఇతర భాగస్వాములు స్థానం కలిగించుకొంటున్నారని పీ యారీ కాంగ్రెసు నాయకులు శ్రీ సీ. ఎం. స్టీఫెన్ ఆరోపించడంతో పరిస్థితి మయ్యాయి

"దేశాన్ని బలహీనపరచడానికి జరుగుతున్న కుట్రలో భాగం"

కరాచీలోను, పాకిస్తాన్ ఇతర పట్టణాలలోను అల్లర్లపై ప్రెసిడెంట్ భుట్టో వ్యాఖ్య

రావల్పిండి, జూన్ 11—

కరాచీలోను, పాకిస్తాన్‌లో మిగతాచోట ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యకాండ ప్రధాని ఇందిరాగాంధితో తాను చర్చలు ప్రారంభించే లోపుగా దేశాన్ని బలహీనపరచడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమని ప్రెసిడెంట్ భుట్టో నిన్న ఇక్కడ చెప్పారు.

ఇరాన్ నుంచి ఇక్కడకు వచ్చిన అయిదు గంటలు తరువాత ఒక ప్రకటన విడుదలచేస్తూ "కరాచీలో అల్లరి యాదృచ్ఛికంగా జరుగుతున్నదికాదని స్పష్టంగా చెప్పగలను" అని అయన పేర్కొన్నారు.

ఆ అల్లరి ఒక పథకం ప్రకారం జరుగుతున్నదని అయన పేర్కొన్నారు.

ఈ దౌర్జన్య కర్యలకు బాధ్యులైనవారు పాకిస్తాన్ బలహీనపడాలని కోరుతున్నట్లు భుట్టో చెప్పారు. ఎవరెవైనా దృఢసంకల్పంతో కర్యలు కొనసాగించగలమని అయన అన్నారు

అయితే ఈ దౌర్జన్య కర్యలను ఒక గట్టిన శక్తులు ఎవరో భుట్టో పేర్కొనలేదు.

తన పర్యటన జయప్రదమైనదనీ, పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన సంఘటన కొంత బాధాకరంగా వున్నదనీ అయన చెప్పారు.

విదేశ వర్యజనుల సందర్భంలో దాదాపు అన్ని దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలియజేసినట్లు భుట్టో పేర్కొన్నారు.

కరాచీలో శాంతి భద్రతల పరిస్థితి

సింధ్ మంత్రివర్గం నిన్న సమావేశమై కరాచీలో శాంతి భద్రతల పరిస్థితి గురించి చర్చించింది. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ముంతాజ్ అలీ భుట్టో అధ్యక్షత వహించారు.

కరాచీలో ఆందోళన చేస్తున్న వారికీ మిలకార్మికులకు పోలీసులకు మధ్య నాలుగు రోజులపాటు సంఘర్షణలు జరిగాయి ఈ సంఘర్షణలలో ఎనిమిది మందికి చనిపోగా అధికారవర్గాలవారు చెప్పగా, 33 మందికి పైగా మరణించినట్లు అనధికారవర్గాల అంచనా.

ఇందిర—భుట్టో శిఖరాగ్ర సమావేశం

శాంతి స్థాపనకు తోడ్పడగలదని ఇరాన్, పాకిస్తానీల ఆశాభావం

టెహరాన్, జూన్ 11— ప్రెసిడెంట్ భుట్టో, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీల మధ్య జరుగనున్న శిఖరాగ్ర చర్చలు రెండు దేశాల మధ్య గల వివాదాల పరిష్కారానికి, రెండు దేశాలలో శాంతి భద్రతలకు తోడ్పడగలదని తాము ఆశిస్తున్నట్లు ఇరాన్, పాకిస్తానీలు ప్రకటించాయి.

ఇరాన్‌లో ప్రెసిడెంట్ భుట్టో మూడు రోజుల పర్యటన ముగిసిన అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఇందిరా, పాకిస్తాన్ శిఖరాగ్రసభ జమ్మూ, కాశ్మీర్‌లో పరిహరించ తమ తమ దూరభాగాలను ఇంకియా, పాకిస్తాన్ నేపాల్ ఉపసంహరణకు తోడ్పడగలదని కూడా ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆఫ్రికా, ఆసియా దేశాల రెండువారాల పర్యటన ముగించుకొని ప్రెసిడెంటు భుట్టో నిన్న ఇస్లామాబాద్ వెళ్ళారు

లాహోర్‌లో పత్రికా సంపాదకుల అరెస్టు

పాకిస్తాన్ జర్నలిస్టుల యూనియన్ రూపొందించిన ప్రవర్తన నియమావళికి కట్టుబడివుండగలమని హామీనిచ్చిన పక్షం అర్థరాత్రి అయిన లాహోరీ పత్రికల సంపాదకుల సమస్యను పాక్షికతతో పరిశీలించగలమని పాకిస్తాన్ సమాచార శాఖ మంత్రి మౌలానా కౌసర్ నియాజీ చెప్పినట్లు వార్తా సంస్థ వెల్లడించింది.

పాకిస్తాన్‌లో మందుల ధర తగ్గించడానికి కృషి

ఒక బ్రాండ్ పేర్ల క్రింద మందుల తయారీ, విక్రయాన్ని నిషేధించడం ద్వారా పాకిస్తాన్‌లో మందుల వ్యయాన్ని తగ్గించడానికి ఒక పథకాన్ని రూపొందించి. భుట్టో అంతర్జాతీయ ఔషధ వ్యాపారాలకు ఆగ్రహం కలిగించారు.

ప్రస్తుతం ప్రభుత్వం ఆమోదించిన వున్న పథకం ప్రకారం ఎలాంటివైతో దొరవడే పాకిస్తాని "అస్ప్రిన్" బదులు "ఎసిటిల్‌సాలిసిలిక్ యాసిడ్" వాడవలసి వుంటుంది.

కొన్ని పేర్లతో వాడుతున్న ఔషధాల విక్రయాన్ని నిషేధించిన తొలిదేశం పాకిస్తాన్ కాగలదని రావల్పిండిలోని ఔషధాల ఉత్పత్తిదారులు చెబుతున్నారు.

ఈ పథకాన్ని అంతర్జాతీయ ఔషధ సంస్థలు జాగరూకతతో పరిశీలిస్తున్నాయి.

సింధు రాష్ట్ర కార్మికసమాఖ్యకు వ్యతిరేకంగా కరాచీలో నిన్నకూడా కార్మికుల ప్రదర్శనలు జరిపారు. పనిచేయకుండావున్న ఫ్యాక్టరీలపై ఎర్రజెండాలను ఎగురవేశారు.

బాడవపేటలో సర్వస్వం కోల్పోయిన ఒక కుటుంబం

కోలవెన్నులో రెండవరోజు అగ్నిప్రమాదం

300 ఇళ్ళు భస్మీపటలం

గన్నవరం, జూన్ 11— కంకిపాడు మండలంలోని కోలవెన్నులో నేటి మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి 300 ఇళ్ళు, సుమారు 1,000 ఎకరాలలోని గడ్డి 400 ఎకరాలలోని జనపనార దగ్ధమైనాయి గిన్నివరం శాసన సభ్యులు శ్రీమతి పరోజనీ అనంతయ్య, కంకిపాడు ఎం. ఎల్. ఎ శ్రీ అక్కినేని భాస్కరరావు మార్కెటింగ్ సొసైటి డైరెక్టరు శ్రీ చింతపల్లి రామచంద్రరావు, విజయవాడ తహసీల్దార్ ప్రమాదస్థలానికి వెళ్ళారు. ఒక ఎద్దు మృతి చెందినది. వేలాది రూపాయల విలువగల ఆస్తినష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.

ఆత్కూరు

గన్నవరం తాలూకా ఆత్కూరులో నేడు తొమ్మిది ఇళ్ళు అయిదు గడ్డి వాములు దగ్ధమైనాయి. తరిగొప్పులలో రెండవ రోజు నేడు రెండు ఇళ్ళు నేడు దగ్ధమైనాయి

దువ్వేరు, జూన్ 11— ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులను దువ్వేరి రావలసిందిగా టెలిగ్రామ్‌ద్వారా కోరారు.

శ్రీ చంద్రశేఖర్ యాదవ్ లేక ఇక్కడకు వచ్చిన తరువాత కాంగ్రెసు లెజిస్లేచరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేస్తారు.

ముజిబ్, భుట్టోల సమావేశం

ఏర్పాటుకు ఇండొనీసియా విదేశాంగ మంత్రి ధారా పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 11— బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్, పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టోల మధ్య సమావేశం ఏర్పాటు చేయడానికి ఇండొనీసియా విదేశాంగ మంత్రి అదం మాలిక్ వచ్చేనెల ఢాకా సందర్శిస్తారు

ఈ విషయం ఇండొనీసియా విదేశాంగ మంత్రి నేడు కరాచీలో పెట్టించినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఇండొనీసియా విదేశాంగ మంత్రి పక్షాన ఆసియా దేశాలను వెళ్ళడం కరాచీలో కొద్దిసేపు ఆగారు.

ఇరువురు దేశాల నాయకుల సమావేశంపాకిస్తాన్‌లోనాటు బంగ్లాదేశ్‌కుకూడా శ్రేయస్కరమని ఇండొనీసియా విదేశాంగ మంత్రి అన్నారు

మూడు, నాలుగు రోజులలో ఒరిస్సాలో కాంగ్రెసు ప్రభుత్వం

దువ్వేరి, జూన్ 11— వచ్చే 3 4 రోజులలో ఒరిస్సాలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడగలదని ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులు శ్రీ బినాయక్ ఆచార్య ప్రకటించారు.

స్వతంత్ర, ఉత్కళ కాంగ్రెసు సంయుక్త మిశ్రమ ప్రభుత్వం ఎక్కువ సంఖ్యల హక్కు ప్రకటించడానికి సర్పాటుచేసిన యువజన కాంగ్రెసు సభలో ప్రసంగిస్తూ శ్రీ ఆచార్య ఈ విషయం పెట్టించారు.

30 వేల జనాభాకు ఒక ఆరోగ్య కేంద్రం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మైలవరం సభలో మంత్రి వెల్లడి

మైలవరం, జూన్ 11— సమితి ఒక్క ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చొప్పున 30 వేల జనాభాకు ఒక ఆరోగ్య కేంద్రం ఎస్టాబ్లిష్ చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో కలదని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి నేడిక్కడ తెలియజేశారు.

మైలవరం పంచాయతీ సమితి తమకు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు. ఈ సన్మాన సభకు కృష్ణాజిల్లా ఎరిపల్ చైర్మన్ శ్రీ వి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో 5 వేల గ్రామాలలో మంచినీటి సదుపాయం లేదనీ, త్వరలోనే ప్రతి గ్రామంలో గొట్టపు బావులు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్టు మంత్రి చెప్పారు. కొండవీటి మంచినీటి పథకం పూర్తిచేయడానికి తగు సహాయం చేయాలని మంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ హయగ్రీవాచారి అగ్నిప్రమాదానికి గురైన పెద్దకడం గ్రామం వెళ్ళి బాధితులను పరామర్శించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కె. భాస్కరరావు సమితి తరపున సన్మానపత్రం సమర్పించారు.

మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పి. హెచ్. వెంకటరావు కూడా సభలో ప్రసంగించారు.

శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్రంలో పాడి పరిశ్రమకు వెటర్నరీ డాక్టర్ల సేవ

విజయవాడ సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వివరణ

("ఆంధ్రజ్యోతి" పత్రికకు) విజయవాడ, జూన్ 11—

రాష్ట్రంలో పాడి పరిశ్రమను, పశు సంపదను అభివృద్ధిచేయడానికి వెటర్నరీ డాక్టర్లు ఇతోధికంగా కృషిచేయాలని రాష్ట్ర పశు సంపర్దక శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడు ఇక్కడ జరిగిన రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సప్తమ వార్షిక సభను ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు.

పశు వైద్యులు దేశభక్తిప్రపూరితులై పనిచేయాలనీ, నోరులేని పశువులకి తగు సేవ చేయాలని అన్నారు. డాక్టర్ కోర్కె ప్రకారం వారిని గెజిటెడ్ ఉద్యోగులుగా హోదాను పెంచుతూ, వేతనాలను కూడా హెచ్చుచేయడం జరిగిందనీ, వారికిచ్చే గౌరవాన్ని విలబెట్టుకొనాలని అయన హెచ్చరించారు.

హోదాకు అనుగుణంగా తీర్మానాలు చేయాలనీ, అయితే మైళ్ళ దూరంలోని గ్రామాలకు పశువైద్యం కోసం వెళ్ళబోయేటి తీర్మానించడం సముచితమైన పని కాదనీ, ప్రజలకు పశువులంతటా చేపచేయాలనే దృక్పథంతో ఉండాలని అయన అన్నారు.

వెటర్నరీ డాక్టర్లు జీతాలకు తగినంతగా పనిచేయడంలేదనీ, అగౌరవంగా వ్యవహరించడం డిపార్టుమెంటుకూడా వున్నదనీఅయన అన్నారు.

ఇతర దేశాలకంటె మన దేశంలో గొర్రె, పశు సంపద అధికమని అన్నారు. ఒంగోలు జాతి పశువులను కటించి ఈనేటట్లుగా డాక్టర్లు పరిశోధనలు చేయాలని అన్నారు.

పాలకులు పనిచేస్తున్న డాక్టర్ల పాలు దొంగతనం చేస్తున్నారనీ, అట్టవారిని పదవి నుంచి తొలగించడానికి ప్రభుత్వం వెనుదీయదని అయన హెచ్చరించారు.

మంత్రి హయగ్రీవాచారి అధ్యక్షోపన్యాసం

రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి సభకు అధ్యక్షత వహిస్తూ, విదేశాలలో పాలకు ప్రాముఖ్యత వున్నదనీ మన దేశంలో పాలు, పెరుగుకు ప్రాముఖ్యత కలదని అన్నారు. అల్లయిడ్ న్యూట్రిషన్ ప్రోగ్రాము అమెరికన్ సహాయంతో జరుగుతున్నదనీ, ఇకముందు ఆ కార్యక్రమం మన దేశంలో జరగాలనీ పేర్కొన్నారు.

పశు సంపద పెరగడంతో రెండు గ్రామాలకు ఒక వెటర్నరీ అవసరమని అన్నారు ఉద్యోగమనేది వుండదని అన్నారు, కొన్ని పశు పెంపకాన్ని అభివృద్ధిపరచేందుకు డాక్టర్లు కృషిచేయాలి.

డాక్టర్ల సంఘం చేపే తీర్మానాలు అమోదయోగ్యంగా వుండాలని అన్నారు.

పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎ. షిరాజ్ మాట్లాడుతూ శ్రీ కాకాని పశు సంవర్ధక శాఖను చేపట్టిన తర్వాత పేర్కొ విప్లవం వచ్చిందనీ దానితో మన రాష్ట్రానికి గౌరవం పెంపొందిందనీ అన్నారు.

వెటర్నరీ డాక్టర్లు తమ బాధ్యతను గుర్తించి, దానికి అనుగుణంగా తీర్మానాలు చేయాలనీ, బాధ్యతారహితంగా వుండిపోవడానికి అన్నారు.

జాబ్‌చార్టును ఆలోచించుతూ సంప్రతించి చేయాలనీ తీర్మానించడం బాధ్యతారహితంగా వున్నదనీ, అని డైరెక్టర్ బాధ్యత అని అన్నారు, ఉన్నతాధికారులు వచ్చి ఆలోచించుతూ సంప్రతించడం ఎంతవరకు సబబు అని అయన ప్రశ్నించారు.

లోకల్ డైరెక్టర్ హనుమంతరావు స్వాగతం చెప్పారు.

మిల్క్ కమిషనర్ శ్రీ ఎ. సూర్యప్రకాశరావు కూడా ప్రసంగించారు.

అగ్నిబాధితులకు సత్వర సహాయం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రికి విజయవాడ మహిళల విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 11— విజయవాడ దాదాపు అగ్ని వేడిలోని పూరి పాకలు తగులబడి పోవడంతో వేలాదిమంది బాధితులు నిర్వాసితులైనారనీ, ఆ నిలువు నీడనిచ్చేటి వారు సర్వస్వం కోల్పోయి కటుంబంతో అక్కడ వుండిపోయారనీ, వారు ప్రభుత్వ సహాయంతోపాటు ప్రజల సహాయాన్ని కూడా కోరుతున్నట్టు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి మందలి వెంకటకృష్ణారావుకు రాష్ట్ర మహిళా సంఘం కార్యదర్శి శ్రీమతి మోటూరి ఉదయం, పద్మిని మాంటిస్సోరి స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి కోటేశ్వరమ్మ తదితరులు వినతి పత్రాన్ని సమర్పించారు.

అధిక మొత్తాన్ని దారోపాటు కనీస అవసరాలైన బట్టలు, దుప్పటి, పాత్రలు కూడా అగ్నిబాధితులకు అందజేయాలని మంత్రిని వారు కోరారు.

వర్షాలు పడకముందే సహాయాన్ని అందచేయడం అవసరమనీ, సత్వర చర్యలు గైకొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

సైగాన్, జూన్ 11— ఉత్తర వియత్నాంలోని పెద్ద జలవిద్యుత్ కేంద్రాన్ని అమెరికా విమానాలు బాంబు ధ్వంసం చేశాయి.

ఈ జల విద్యుత్ కేంద్రం హనోయ్ ప్రాంతానికి విద్యుత్ సరఫరా చేస్తుంది.

రాశిఫలం

13-6-1972 మంగళవారం

1894 శక జ్యేష్ఠ 23

రాహుకాలం: సా 3.0 4.30 యమగండం: సా 9.0 10.30 ఉద 1.30 3.0 దుర్ముహూర్తం సా 8.14 9 6 పు దు రా 11.54 12.47 తిథి: విదియ సా 11.17 అనురాధ ఉ 6.52 పూర్వాషాఢ 5.9 వ, వా 5.50 7.20

ఉష్ణం పెరుగుతుంటే అక్కడక్కడ జల్లు ధరలు విలక చూపు ప్రయోజనాలకు సామాన్య విలం. వ్యవసాయ సంబంధిత సూక్ష్మ కార్యాలను నాటించవచ్చు

ఈ నాడు జన్మించినవారు దయాళువులు పనులను సుఖపెడతారు తప్పుకారు.

మేషరాశి: సామాన్య దినం అయినా ప్రతి పనిని యత్నించవచ్చు. ఆరోగ్య లాభం హెచ్చు. ధైర్యంతో పనులను సాధించవచ్చు.

వృషభం: సూతిని పెట్టబడులవలన లాభం. వ్యాపారాలలో చొరవ అధికులు పెరుగుతాయి, మానసికశాంతి తగ్గుతుంది.

మిథునం: కుటుంబంలో సుఖంతో పాటు హెచ్చు, అప్పులకు ఎంతనపడదు. ప్రయాణం అనుకూలిస్తుంది అత్తా, విద్యాసంబంధాలలో ప్రోత్సాహం భాగస్తులతో సఖ్యత

కటకం: ధనలోపంలేదు. వృత్తి, ఉద్యోగాలలో నూతనావకాశాలు, అప్పులు పెరుగుతాయి. గృహకార్యాలలో సుఖం మిశ్రమకాలం

సింహం: ప్రయాణం అనుకూలం విద్యలో ప్రోత్సాహం. ఆస్తివలన పౌష్కర్యం. విలువలవలన సంతోషం. భాగస్తులవలన వ్యాపారలాభం. వృత్తిలో ప్రోత్సాహం.

కన్య: ప్రయాణం అనుకూలం ఓడల వలనలాభం. విద్యారంగాలలో ప్రోత్సాహం భాగస్తులతో సఖ్యత. వ్యాపారంలో లాభం కొన్ని పనులలో విజయం

తుల: వృత్తి, ఉద్యోగాలలో పౌష్కల్యం ధనలోపం కనపడదు. కుటుంబంలో శాంతి సౌఖ్యాలకు లోపం రాదు దూర ప్రదేశాల నుంచి వచ్చే నూతనావకాశాల వలన లాభం.

వృశ్చికం: చాకిన బాధ్యతలను చేపడతారు. రహస్యాలు తనలో దాచుకొంటారు మనుకాయి. ఎదాన సమస్యలను తాయిదా వేయండి, సామాన్యమైన కాలం.

ధనుస్సు: ప్రయాణం లాభిస్తుంది. దూరపు పనులకు ప్రధానంగా తర్పించవచ్చు. కుటుంబంలో సుఖం తక్కువ. ధనలోపంలేదు. మిశ్రమ కాలం.

మకరం: కుటుంబ సుఖం హెచ్చు. ధనలోపం కనపడదు. వివాదగ్రస్తాంశాలు సుముఖంగా పరిష్కారమవుతాయి.

కుంభం: ధనలోపం లేదు, నూతన పెట్టుబడులు లాభిస్తాయి. వృత్తిలో సుఖపౌష్కల్యం హెచ్చు మానసిక శాంతి తగుతుంది. అప్పులు పెరుగుతాయి.

మీనం: ధనలోపం లేదు. ఆకస్మిక ధనలాభం వుండవచ్చు. సంపులలో గౌరవం తగ్గదు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

—చల్లావారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ (రహదార్లు మరియు భవనములు)

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము
జాతీయ రహదారుల సర్కిలు, గుంటూరు—4.

నం. 306 D/ -70 తేదీ: 2-6-72.

చిన్న టెండరు నోటీసు తేదీ 28-1-72 కు అరవ సవరణ

ఈ క్రింద పేర్కొనబడిన ఎనిమిది ఈ క్రింది విధముగా మార్పుచేయబడినది.

1. జాతీయ రహదారి నెం 1 పోలవరం - హైదరాబాదు - విజయవాడ రోడ్డు కి.మీ. 217 నుండి 252 6 వరకు (మైలు 62 నుండి 78 మైలుకి విజయవాడ నుండి) గల కలుపు బాటను ఇటీవరకుడ (వేడి మిశ్రమ పద్ధతి)

ఎ) టెండరు షెడ్యూలుల కొరకు దరఖాస్తులు తీసికొనుటకు గడువు 25.6.72 తేదీ సాయంత్రము 5 00 గంటలవరకు పొడిగించబడినది.

బి) టెండరు షెడ్యూలులు 3.7.72 లేక నుండి 7.7.72 తేదీవరకు కంట్రాక్టర్లకు ఇవ్వబడును.

సి) టెండరు తిరుకొను లేక 12.7.72 సాయంత్రము 3.00 గంటలవరకు పొడిగించబడినది అదే రోజు సాయంత్రము 3.30 గంటలకు తెరవబడును.

ఇతర వివరములలో పై నుదహరించిన చిన్న టెండరు నోటీసు ప్రకారము ఎట్టి మార్పు లేదు.

(సం) కె. యల్లనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

1-7-1972 నుంచి 30-9-1973 వరకు దిగువ తెలియజేయబడిన పెట్టెలకు మెటీరియల్ సప్లయికోసం ప్రతివారు 50 100/- లకు పైబడకుండా చిన్న పనులు మరియు రిపేరుపనులకొరకు యాన్యువల్ టెక్నికల్ కంట్రాక్టుకు ఎర్పరుచేసి సద్దుపై సీలువేసిన టెండర్లు 3-7-1972 తేదీ గం. 13.00 ల వరకు దిగువ సంతకముదారునిచే కోరబడుచున్నవి.

టెండర్ నెం.	జారీసెక్షన్	సుమారు విలువ	సెక్యూరిటీ డిపాజిట్	ఎర్నెస్టుమనీ	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టుమనీ మొత్తము
1	2	3	4	5	6
1	మౌలా-అలీ నుంచి కాజీపేట (మౌలా-అలీ మరియు కాజీపేట మధ్య)	2,00 000	1,000	4,000	5,000
2.	కాజీపేట-మహబూబాబాద్ కాజీపేట కాలనీ కలపు కొని మరియు కాజీపేట యార్డు మరియు స్టేషను లిమిట్స్ లోపల మహబూబాబాద్ మినహాయించి	3 25,000	1 625	6 500	8,125
3.	కాజీపేట (మరియు బెల్లంపల్లి రెండూమినహాయించి)	2,00,000	1,000	4 000	5,000
4.	బెల్లంపల్లి (కలుపుకొని) నుంచి బల్లార్షా వరకు (మినహాయించి)	3,00 000	1,500	6,000	7,500
5.	మహబూబాబాద్‌నుంచి డోర్నకల్లు వరకు (రెండూ కలుపుకొని)	1,50,000	750	3,000	3,750
6	డోర్నకల్లు (మినహాయించి)నుంచి విజయవాడవరకు (మినహాయించి)	2,00,000	1,000	4 000	5,000
7.	డోర్నకల్లు మినహాయించి భద్రాచలం రోడ్ వరకు (కలుపుకొని) మరియు కారేపల్లినుంచి సింగరేణి కాలరీస్ వరకు కలుపుకొని	1,00,000	500	2,000	2 500

నోటు: పైన తెల్పిన 7 అయిటములకు ప్రతిదానికి విడివిడిగా టెండరు పెట్టవలయును.

ఇతర వివరములు మరియు టెండరు ఫారములను ప్రతిదానికు రు. 2/- (రెండు రూపాయలు మాత్రం) చెల్లించి స్వయంగా అయినచో 26-6-1972 తేదీ గం. 12.00 ల వరకు పోస్టుద్వారా అయితే 1-7-1972 గం. 13.00 ల వరకు దిగువ సంతకము దాదుని ఆఫీసునుండి పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్)
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

ఆఫీసు ఆఫ్ ది
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి-
మెకానికల్ అండ్ వర్క్షాప్ సర్కిల్,
రెడ్ హిల్స్, హైదరాబాద్-4 (ఆం.ప్ర)

టెండరు నోటీసు

నం: M & W /T-3/12/P & P 3/48/72. Dt 5-6-1972

పి.డబ్ల్యు.డి వాచ్ అండ్ వార్డు సర్కిల్. ఆ సంస్థకు సంబంధించి రెండు అయిటములు సరఫరాచేయుటకుగాను పి.డబ్ల్యు.డి టెండర్లు ఆహ్వానించుచున్నారు.

1. వాటర్ బాంకర్లు
5000 లీటర్ల కెపాసిటీ... 3

వివరములుగల స్పెసిఫికేషన్ మరియు ఇతర వివరములు మరియు ఫారములు రు. 5.15 లు నగదుగా చెల్లించి 20.6.1972 నుంచి 5.7.1972 వరకు ఆఫీసు పనిచేయు అన్ని రోజులలో ఉదయం 11.00 ల మరియు సాయంత్రం గం 4.00 ల మధ్య సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. మెకానికల్ అండ్ వర్క్షాప్ సర్కిల్, రెడ్ హిల్స్, హైదరాబాద్-4 వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లు పొందుటకుగాను టెండర్ డాక్యుమెంటు ఖరీదుగా అదనంగా పోస్టేజీకిగాను రు. 2/- (అనగా రు. 5.15 + 2.00 = 7.15) మనీఆర్డరు ద్వారా పోస్టేజీ అలస్యము లేకుండా ముందుగానే చెల్లించాలి.

టెండరు తిరుకొనుటకు అనగా తేదీ 25-7-1972 మధ్యాహ్నాల గం. 3.00ల వరకు అయివున్నది. అదేరోజు సాయంత్రం గం. 4.00 లకు టెండర్లు తెరవబడును.

(సం) జి. కె. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
పి. డబ్ల్యు. డి. మెకానికల్ అండ్ వర్క్షాప్స్ సర్కిల్,
హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిపార్టుమెంటు ఆఫ్ ఫిషరీస్

టెండరు నోటీసు

అన్నారం మరియు రాజమండ్రి మంచి నీటి మరియు ఇతర కలప బోట్ బిల్డింగ్ యార్డు, కాకినాడకు రవాణా చేయుటకు ఏలవేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 3.7.72. టెండర్లు మధ్యాహ్నం గం 2.00 ల వరకు తీసుకొనబడి తిరిగి అదే రోజు మధ్యాహ్నం గం. 2.15 లకు తెరువబడును. టెండరు మరియు బిందువల ప్రతి నెలకు రు 2/- లుగా నిర్ణయించబడినది. ఈ సొమ్ము మనీ ఆర్డరు ద్వారా చెల్లించి దిగువ తెల్పిన అడ్రసునుండి పొందవచ్చును.

(సం) దేవర వి ఎస్,
సూపరింటెండెంట్,
బోట్ బిల్డింగ్ యార్డు, కాకినాడ-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఫారెస్టు డిపార్టుమెంటు

అడవి ఫలసాయముల వేలం

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనులో కుడుపాం రేంజికి చెందిన యిచ్చిపురలో వలి మిగిలిన గుగ్గిలం కూపులో ప్రస్తుతం మార్కు చేయబడిన కలపారం గుగ్గిలం చెట్లు కాగు గుత్తకు—తే 28.6.72 వ తేదియం 11 గంటలకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు ఆవరణలో శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరుగారు లేక వారిచే యమ మించబడినవారు బహిరంగముగ వేలం వేయబడును. వేలం గుత్తకు పూర్తి వివరములు, వేలం నోటీసు షరతులు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరుగారి నుండి స్వయముగాగాని, పోస్టుద్వారాగాని ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

సం॥ ఆర్. అప్పారావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
శ్రీకాకుళం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ఆటవిశాఖ)

సామిల్లు డివిజన్, రాజమండ్రి

సామిలు డివిజన్ కలప వేలం నోటీసు కిటంబంధించి రాజమండ్రి ప్రభుత్వ కలప డిపోలో విక్రయించబడిన సుమారు 900 ఘ॥ మీ॥ జెకు మరియు మాదుకాతి కలప (మామిడి 300 ఘ॥ మీ॥ మరియు ఇతరాలు 200 ఘ॥ మీ॥తో సహా) లాట్లు వారిగా తేది 15-6-72న ఉదయం 10.00 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రిదారిచేగాని, వారి అనుమతి పొందిన మరొకరిచేగాని బహిరంగ ముగ వేలం వేయబడును.

2. వేలం వాడదలచినవారు పాటకు వ్యయం రూ. 100/- లు చొప్పున కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారుడు అయినచో మరియొక లాటు పాడినచో ప్రతి లాటుకు రూ. 300/- లు చొప్పున కట్టవలెను. హెచ్చుపాటదారుడు ఆ వేలంపాట ముగింపు అయిన వెంటనే ధరావతు గాక పాట మొత్తంలో 1/10 వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతు మినహాయించి మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వారు చేయబడును. ఇతర షరతులకు, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిలు డివిజన్, రాజమండ్రి లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపో రాజమండ్రిలోగాని తెలుసుకొనవచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీశాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

వర్గీకృత ప్రకటన

రేడియో పోయినది

రూ. 110/- లు బహుమతి

స్వయంగా తెచ్చి ఇచ్చినా, అచూకీ తెలిపినా పై బహుమతి ఇవ్వబడును.

ది. 9.6.72 మద్రాస్-విశాఖ లోకల్ ఎక్స్ ప్రెస్‌లో ఇమ్మంగ్ స్టేషనులో దిగుతూ "నేషనల్ వాచ్ బోక్" (ఆసా) ట్రాన్సిస్టర్ రేడియో మర్చిపోయినాను. అది రేడియో దోస్తులకుండి వరంగల్ వరకు ఇద్దరు వ్యక్తులు పాడిస్తూ, వరంగల్‌లో దిగిన అచూకీ దొరకినది.

రేడియో గుర్తులు: 1. 1970 మోడల్, 2. మన్నులో వల్లకిడయు. 3. ఏమీ కలిపేవాడ్ అసలు కాదు. 4. ఎరియల్ పై భాగాన గుండ్రి లేదు. అడ్రస్ పి రంగారావు విజయా కేఫ్ పోస్ నెం 250. ఇమ్మం. నెం. ౨.

లేదా అప్పి. లక్ష్మీనారాయణ,
విజయకేఫ్ బార్. P. O ఖమ్మం
(ఎం)

బంగ్లాదేశ్ ఆర్థికమంత్రి శ్రీ తాజుద్దీన్ అహమ్మద్ మొన్న న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశం జరిపినప్పటి చిత్రం

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య సన్నిహిత సహకారం

రెండు దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు తోడ్పడగలదని శ్రీ తాజుద్దీన్ ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 12—

ఇండియా, బంగ్లాదేశ్ వివిధ రంగాలలో సహకరించుకొన్న పక్షంలో అది రెండు దేశాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచుకొనడానికి, దారిద్ర్య నిర్మూలనకు తోడ్పడగలదన్న ఆశాభావాన్ని బంగ్లాదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ తాజుద్దీన్ వ్యక్తపరచారు.

పిటిఐ కార్యాలయంలో ఎ.పి.టి.ఐ. సిబ్బందితో తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం, సోషలిజం పెక్కురీతులందుకు రెండు దేశాలు విశ్వాసంకలిగివున్నవి. అంతర్జాతీయ రాజకీయాలలో అలీన విధానాన్ని అవలంబిస్తున్నవని ఆయన అన్నారు.

ఇండియాలో శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వం క్రింద, బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబుర్ రహమాన్ నాయకత్వం క్రింద రెండు దేశాలు తమ స్వాతంత్ర్యాదాన్నైపై పురోగమించగలవనడంలో తన కెటి సందేహం లేదని శ్రీ తాజుద్దీన్ అన్నారు.

విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక, క్రీడా రంగాలలో సహకారం

విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక, క్రీడా రంగాలలో సహకారానికి సంబంధించి ఇండియా-బంగ్లాదేశ్‌ల మధ్య ప్రాథమికంగా ఒక అంగీకారం కుదిరింది.

భారత విద్యామంత్రి నూరుల్ హసన్, విద్యా మంత్రి యూసఫ్ అలీల మధ్య జరిపిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది.

ముజిబుర్ రహమాన్‌తో శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ భేటి

ఢాకా, జూన్ 12— పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ మొన్న సాయంత్రం ఇక్కడి బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ ముజిబుర్ రహమాన్, 70 నిమిషాలపాటు చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి భార్య, పశ్చిమబెంగాల్ మంత్రులు ముగ్గురు, భారత రాయబారి శ్రీ సుబిమల్ దత్ పత్నితం కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బంగ్లాప్రజలపట్ల ఇండియా ప్రేమాభిమానాలు

బంగ్లాదేశ్ ప్రజలపట్ల ఇండియాకు అపారమైన ప్రేమాభిమానాలు కలవని, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలు అభివృద్ధి పరచి అవామీలీగ్ పార్టీయర్ వైస్ ప్రెసిడెంట్ కోర్సన్ అలీ మొన్న ఢాకాలో చెప్పారు.

ఇండియాలో ఎనిమిది రోజుల పర్యటన అనంతరం తన స్వదేశ పర్యటనకు గురించి చెబుతూ, తమ ప్రతినిధి వర్గం వెళ్ళిన ప్రతిచోట భారతీయులు తమ పట్ల అపూర్వ సోదర భావాన్ని వ్యక్తపరచారని శ్రీ కోర్సన్ అలీ చెప్పారు.

శ్రీ కోర్సన్ అలీతోపాటు అవామీలీగ్ మరొక వీయిస్ ఉపాధ్యక్షుడు శ్రీ అబ్దుర్ రహీమ్ కూడా ఆ పర్యటనలో పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ రాజ్యాంగం ముసాయిదా

బంగ్లాదేశ్ రాజ్యాంగం ముసాయిదా పరిషత్తుకు సమర్పించడానికి సిద్ధంగా వున్నదని న్యాయశాఖమంత్రి శ్రీ కమరుల్ హుస్సేన్ మొన్న ఢాకాలో చెప్పారు.

ఈ ముసాయిదా పంపిణీ పనులు పూర్తయినదని ఆయన తెలియజేశారు.

43 ఆధునిక నౌకల కొనుగోలుకు బంగ్లా నిర్ణయం

తమ విదేశ వాణిజ్యాన్ని పెంపొందించుకొనడానికి రానున్న ఎడేళ్ళలో 43 ఆధునిక నౌకలను కొనుగోలు చేయడానికి బంగ్లాదేశ్ నౌకా వాణిజ్య సంస్థ ఒక పథకాన్ని సిద్ధంచేసింది.

1973 జూన్ నాటికి బంగ్లాదేశ్ కు కనీసం తొమ్మిది నౌకలు అవసరమని నౌకావాణిజ్య సంస్థ చైర్మన్ కెప్టెన్ ఎ.బి. ఎం. రహమాన్ చెప్పారు.

కుష్టియా కొల్పులపై న్యాయవిచారణ

కుష్టియా కొల్పులపై న్యాయవిచారణకు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. కుష్టియా కొల్పులలో ముగ్గురు మరణించారు, మరి పదుగురు గాయపడ్డారు.

షిరోమోనిలో సంఘర్షణ: ఇద్దరు లాల్‌బాహిని సభ్యుల మృతి

ఖుల్నాకు 14 కిలోమీటర్ల దూరంలో వున్న షిరోమోని వద్ద మొన్న రాత్రి రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య జరిగిన కాల్పులలో లాల్‌బాహిని సభ్యులు ఇద్దరు మరణించారు.

బుల్లెట్ గాయాలు తగిలిన మరి అయిదుగురిని ఆస్పత్రిలో చేర్చారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో బంగ్లా ఆర్థిక మంత్రి భేటి

న్యూఢిల్లీ, జూన్ 11— బంగ్లాదేశ్ ఆర్థిక మంత్రి తాజుద్దీన్ అహమ్మద్ మొన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల టి.ఏ. బిల్లులు

లోకల్ ఫండ్ అకౌంట్స్ అధికారి ఆమోదించని పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" పరిశీలన)

విశాఖపట్నం జూన్ 12— కుటుంబ నియంత్రణ శిబిరాలు కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు టి. ఏ. బిల్లులను లోకల్ ఫండ్ అకౌంట్స్ శాఖ అసిస్టెంట్ ఎగ్జామినర్ తోసిపుచ్చుతున్నట్లు తెలియ వచ్చింది.

సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకుండే ఇద్దరు మెడికల్ ఆఫీసర్లలో ఒకరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. రెండవ మెడికల్ ఆఫీసర్ కుటుంబ నియంత్రణ శిబిరం కార్యక్రమాలను చూస్తుంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ కూడా కుటుంబ నియంత్రణ శిబిరాలకు హాజరుకావడం వున్నది.

అయితే లోకల్ ఫండ్ అకౌంట్స్ అసిస్టెంట్ ఎగ్జామినర్ కుటుంబ నియంత్రణ విభాగానికి ప్రత్యేక బడ్జెట్ వున్నట్టు పేర్కొంటూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్లు (ముఖ్యంగా కుటుంబ నియంత్రణ శిబిరాలకు హాజరైనవారు) పంపే టి. ఏ బిల్లులను తిరస్కరించడం జరుగుతున్నది.

లోకల్ ఫండ్ అకౌంట్స్ అసిస్టెంట్ ఎగ్జామినర్ ఈ టి ఏ. బిల్లులను తిరస్కరించడం వలన కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు కడపజిల్లా అధికారి వైద్య ఆరోగ్య శాఖ అధికారి (కుటుంబ నియంత్రణ విభాగం) డాక్టర్ వి రామమూర్తి ఈ నెల 6వ తేదీన ఇక్కడ తెలియచేశారు.

కుటుంబ నియంత్రణ పథకం కార్యక్రమాలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులను ఆయన ప్రస్తావించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్లను కుటుంబ నియంత్రణ శిబిరాలకు శిక్షణ పొందడానికి వినియోగించడం జరుగుతున్నదని వారు శిబిరాలలో ఎక్కువ చేయకలంలో వారికి వేతనాలు టి. ఏ. బిల్లులు చెల్లించడానికి అవకాశం లేకుండా వున్నదని, ఇది ఒక సమస్యగా పరిణమించిందని అన్నారు.

కడపజిల్లా అరవ తేనీ ఇక్కడి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన జిల్లా వైద్యాధికారుల సమావేశంలో ఈవిషయాలు వ్యక్తపరచబడ్డవి.

సమావేశం అధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కడపజిల్లా రెండు నెలలో జిల్లాలో కుటుంబ నియంత్రణ పథకం కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా కొనసాగక పోవడంవల్ల అందోళన వ్యక్తంచేశారు.

ఈ సంవత్సరం అయిన 1971-72 వ సంవత్సరం నుండి 1972-73 విశాఖ జిల్లాలో కుటుంబ నియంత్రణ పథకం అమలు ద్వారా సాధించిన ప్రగతిని సమీక్షించారు.

వాటర్ హార్బర్ ప్రాజెక్టుతో పెద్దగా రవాణా వ్యయం తగ్గుదల: విశాఖ పోర్టు అధికారుల వెల్లడి

విశాఖపట్నం, జూన్ 12—

ప్రస్తుతం నిర్మాణంలోవున్న విశాఖ వాటర్ హార్బర్ ప్రాజెక్టు 1974 నాటికి పూర్తి కాగలదని, ఈ ప్రాజెక్టు ఉపయోగానికి సిద్ధమైనదనీ, ముడిఇనుప ఖనిజాన్ని సముద్రంపై రవాణా చేయడానికి అయ్యే వ్యయం 10 శాతం తగ్గుతుందని, అందువల్ల ఇనుప ఖనిజం ఎగుమతిలో భారతదేశం, ఇతర దేశాల పోటీని తట్టుకొనగలుగుతుందని పోర్టు అధికారులద్వారా తెలుస్తున్నది.

30 వేల డి. డబ్ల్యు. టి ఓడలలో 40వేల టాకేల్ మైళ్ళు రవాణా చేయడానికి ఉన్న ఒక్కింటికి 3.30 డాలర్లు (25.65 రూపాయలు) రవాణాచార్జు వుండగా, 1.25 000 డి. డబ్ల్యు. టి. ఓడలలో ఈ చార్జు కేవలం 1.80 డాలర్లు మాత్రమే అవుతుంది.

వాటర్ హార్బర్ ప్రాజెక్టు నిర్మాణంపూర్తి అయినదాకా విశాఖరేవులో పెద్దపెద్ద నౌకలు లంగరువేయడానికి వీలు ఎర్పడుతుంది. ప్రస్తుతం 35 వేల డి. డబ్ల్యు. టి. నౌకలు మాత్రమే లంగరువేయడానికి వీలౌతుంది.

ఈ రేవుగుండా 1971 ఎప్రిల్ నుంచి 1980 మార్చివరకు ఒక అంచనా ప్రకారం జపానుకు 6 12,06 000 టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయవలసివుంది.

వాటర్ హార్బర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతి పూర్తిచేయడానికి చురుకుగా పనిచేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

నార్త్ బేసిన్ వాటర్స్ నిర్మాణం, రిక్లమేషన్ వర్కు నిర్మాణం దాదాపు పూర్తయినట్లు ప్రస్తుతం జరుగుతున్న రీతిగా నిర్మాణ కార్యక్రమం ముందుకూడా చురుకుగా కొనసాగినపక్షంలో 1974 నాటికి అనగా డి. డబ్ల్యు. టి నౌకలు లంగరువేయడానికి వీలుగా వాటర్ హార్బర్ సిద్ధం కాగలదన్న విశ్వాసాన్ని అధికారులు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో జోన్స్‌కంద స్టేట్ బ్యాంకు విభజన

("ఆంధ్రజ్యోతి" పరిశీలన)

హైదరాబాద్, జూన్ 12— ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ బ్యాంకుకు 160 బ్రాంచీలు వున్నాయి. పాలన సౌకర్యం కొరకు ఈ బ్రాంచీలను మూడు జోన్లుగా విభజించడం జరిగినదనీ, ఒక్కొక్క మండలానికి రీజనల్ మేనేజర్ వుంటారు.

బ్యాంకు ఖాతాదారుల సౌకర్యానికి ప్రభుత్వం తన పథకాన్ని త్వరితగతి అమలుపరుస్తూనే ఇలా జరుగుతున్నట్లు చూపర్ ఎస్టేట్ బ్రాంచీయర్ అధ్యక్షులు శ్రీ పి కొండయ్య తెలియజేశారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పు గోదావరి జిల్లాలు ఒక మండలంగాను, రెండవ మండలంలో పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు జిల్లాలు, మూడవ మండలంలో కడప కర్నూలు కరువు చీకటి అనంతపురం, హైదరాబాద్ జిల్లాలు ప్రాంచీలు చేస్తుంటాయి.

ప్రతి జిల్లాకు ముగ్గురు డిపోనేజర్ మేనేజరు హైదరాబాద్ హెడ్ ఆఫీసునుంచి మాత్రమే పనిచేస్తారు.

హైదరాబాద్‌కు బస్సు

భీమవరం జూన్ 12— మొన్న పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడనుంచి హైదరాబాదుకు నూటిపూట ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు.

శాస్త్రీయ సంగీతం అభివృద్ధికి ప్రత్యేక అకాడమీ

ఆర్థిక మంత్రి శ్రీ భగవంతరావు సూచన

("ఆంధ్రజ్యోతి" పరిశీలన)

హైదరాబాద్, జూన్ 12— తెలుగు దేశంలో శాస్త్రీయ సంగీతం అభివృద్ధికి, ప్రత్యేకంగా ఒక అకాడమి ఏర్పాటు చేయవలసివుంటుందని ఆర్థిక మంత్రి శ్రీ భగవంతరావు చెప్పారు.

ఇండియన్ నేషనల్ థియేటర్ వారి 21 వ వార్షికోత్సవాలను, ఎగ్జిబిషన్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నాటక రంగ స్థలం ఆవరణలో శ్రీ భగవంతరావు మొన్న హాయిగా ప్రారంభించారు.

"ఎవరి జిల్లా కేంద్రం నాటకాలు వ్యక్తిగతాన్ని ప్రతిపాదనలు వస్తున్నాయి. భవనాల నిర్మాణానికి ప్రభుత్వంపై భారం లేకుండా, అయినా లాటరీ టిక్కెట్ల ద్వారా డబ్బు సమకూర్చి నాటకశాలా భవనాల నిర్మాణానికి ప్రభుత్వం తగినవిధంగా ప్రోత్సాహం ఇస్తుంది" అని శ్రీ భగవంతరావు పేర్కొన్నారు.

సంస్థ కార్యదర్శి శ్రీ కె. కాశీశ్వరరావు ఇప్పటికే నాటకరంగంలో తమ సంస్థ చేసిన కృషి, కార్యకలాపాలను వివరించారు.

ప్రోత్సాహక నాటకాలు అంతగా రాణించకపోవడానికి కారణాలను తన కాలేజీలో పనిచేస్తూ శ్రీ కాశీశ్వరరావు చెప్పుకొచ్చారు. నాటకాలు తక్కువగా వుండడం, నాటక రికార్డులను వాడుగ గొడవ గదిలో చేసుకుని రంగంమీదకు వచ్చేసరికి కటువు కొత్తదనం ప్రవేశ, నిష్క్రమణాలు, అభినయం తదితరాలు పాత్రల చిత్రణం అనుగుణమైనవి పేర్కొన్నారు.

ఏరియా నాటకరంగ కాలు పెట్టిందనడం నేను అవసరం అంతగా వున్నదని అన్నారు.

ఈ సందర్భంగా 'మిజుగురు పురుగులు' అనే ప్రయోగాత్మక నాటకాన్ని ప్రదర్శించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ ఎం మదనమోహన్ సభికులకు స్వాగతం చెప్పారు. అధ్యక్షుడు శ్రీ కంకటేశ్ ఎడిటర్ బొత్సాహక రంగ సంస్థ నటులు కార్యక్రమానికి హాజరయ్యారు.

మైసూరు ఆరోగ్య మంత్రి శ్రీ సిద్ధవీరప్పజూన్ పర్యట తెలిపిన మాట్లాడుతూ గ్రామ ప్రాంతాలలో దేశీయ వైద్య విధానాలను వ్యాప్తి ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కాయకల్పలా కృషిచేయుటకు హామీనిచ్చినట్లు బెంగళూరు వార్త.

తీరవాణి

బుధవారం, జూన్ 14

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.04 భక్తిరంజని, 6.45 పొలం పనులు, 6.55 ప్రభోధగీతాలు 7.15 అలం కోటేశ్వరరావు: గోటు వాయిద్యం 8.20 హైదరాబాద్ ఎవరెస్ట్, మ॥ 12.05 అలం కోటేశ్వరరావు. గోటు వాయిద్యం 1.10 పసిడి పాటలు, 1.30 మహిళా సమాజం, సా॥ 5.30 కర్రా రామమహేశ్వరరావు 6.15 లలిత సంగీతం: సి. లయలక్ష్మి, 6.30 మధురవాణి, 6.45 తెలుగువారు, 6.55 కబుర్లు, 7.10 యువవాణులు, 7.45 పిట్టిటి విలువ ఎంతో నాటిక రచన: ఎం. కాశీశ్వరి 8.15 యువభారతి, 9.15 స్పాట్ లైట్, 9.30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్, 9.45 సుబ్బు సంగీత్, 10.00 కర్రా రామమహేశ్వరరావు

హైదరాబాద్—ఎ (405.4 మీ)

ఉ॥ 6.10 భక్తిరంజని, 6.45 వాద్య గోష్ఠి 6.55 పాత్రికేయం, 7.15 డి వీరాలక్ష్మి, 7.45 వాద్య సంగీతం, 8.20 వరలక్ష్మి విజయరామచంద్ర. మ॥ 12.05 వరలక్ష్మి విజయరామచంద్ర. 1.30 సుహృదా సమాజం, సా॥ 5.30 విజయవాడ వలె 6.30 గ్రామసీమలు, 7.15 ఇలా-వాకిలి 7.45 కన్నుటి విలువ ఎంతో నాటిక, 8.15 డి. సీతాలక్ష్మి 9.15 ఇరుగు పొరుగు ప్రాంతాల సంగీతం, 9.30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్, 9.45 సుశ్రీ వింధాం.

హైదరాబాద్-బి (217.4మి)

ఉ॥ 6.40 ఈశ్వరమల్లా తేరాలం, 7.20 తమిళ తరంగిణి, 7.45 పరీయా పర్వితి నూడెట్స్, మ॥ 2.00 విలయ విద్వాంసులు: కాసాలంగ్, సా॥ 6.40 డిస్కోకా: 7.20 పల్లెపట్టు, 7.50 టాపికల్ అయిటమ్స్ 8.45 మధుర సంగీత్ 9.30 అనిఅక్బరీ ఖాన్ పరేడ్

మద్రాస్ - ఎ (211.5 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతాన్నుపం రాధ, లయలక్ష్మి 7.25 సంగీతమంజరి కె. వి మంగళాదేవి 7.45 వీ ఆర్ ఫారవీణ, మ॥ 12.04 మన్ ఫిలా, మినాక్షి 12.50 మిలిటరీ ఎన్. గోపాలి, 1.04 ఎన్ పిల్లాంగిల 1.30 ఎన్ తిరావి, మి. కే 2.10 పిడుపర్ పోలి సా॥ 5.04 వీ నాగవాణి 6.30 వాద్యసంగీతం. 7.30 వ్యవసాయదారులకు. 8.04 నాటిక. 8 30 ఎ. హార్తి పారథి, 9 15 ఇళైవెల్లం 9.45 సీనియర్ నాటకం. 10.00 పిడుంబిక్కై

మద్రాస్—బి (127.4మి.)

ఉ॥ 7.45 రవీంద్రసంగీత్ మ॥ 12 40 వాద్యసంగీతం, 12.50 మద్రాస్ ఎ వలె, సా॥ 6.30 పిల్లల ప్రపంచం నాటిక. రచన: కల్లూరి వెంకటేశ్వరరావు 7.15 ఇంపాయి పాటలు. 9.15 స్పాట్ లైట్. 9 30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్. 9.45 వాద్య సంగీతం.

కానూరులో తమ గృహం దగ్ధం కాగా కిట్టుగుడ్డలతో, కొద్దిపాటి సామానులతో బయటపడిన ఒక కుటుంబం

నోటిఫికేషన్

కాలేజీ ఆఫ్ నర్సింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లో 1972 జూలై ఆఖరివారం నుంచి ప్రారంభము కాబోవు దిగువ తెలియపర్చిన డిగ్రీ కోర్సులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు శ్రీ అభ్యర్థినుల నుండి కోరబడుచున్నవి

1. 4 సంవత్సరముల బి ఎస్‌సి. నర్సింగ్ కోర్సు:

ఎ) టైలాడకర్ మరియు ఎడికల్ సైన్సులు అప్షనల్ సబ్జెక్టులుగా హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ ఎగ్జామ్ లేదా ప్రి యూనివర్సిటీ కోర్సు లేదా ఇంటర్మీడియట్ లేదా సమాన మైన ఎగ్జామ్ అభ్యర్థులు పాస్ అయి వుండాలి

బి) ప్రవేశమును పొందు సంవత్సరము యొక్క అక్టోబరు 1 వ తేదీ నాటికి 18 సంవత్సరములు వయస్సు కలిగివుండాలి. 25 సంవత్సరముల వయస్సు మించి వుండరాదు.

సి) అభ్యర్థి అవివాహిత లేదా భర్త పోయిన శ్రీ అయివుండాలి పిల్లలతో విధవరులయి వచ్చిన విధవ మొదలైనవారు సరియైన ఎర్పాట్లు అరువుకొన్నయెడల ప్రవేశము నకు పరిశీలించబడును.

డి) 15 మంది అభ్యర్థినులు నైపుణ్యతి పద్ధతిపై ప్రవేశము పొందుదురు. 4 సంవత్సరముల విద్యాకాలంలో మొదటి సంవత్సరము నెలకు రు. 70/-లు. రెండవ సంవత్సరము నెలకు రు. 80/-లు, మూడవ సంవత్సరము నెలకు రు. 90/-లు, మరియు నాలవ సంవత్సరము నెలకు 100/-లు. స్టైపెండు పొందుదురు. నైపుణ్యతి పద్ధతిపై వెలుపల కొనబడిన అభ్యర్థినుల ప్రవేశకాలములో కోర్సు పూర్తి అయిన పిమ్మట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో 5 సంవత్సరములు పనిచేయుదునని బాండ్ వ్రాసియివ్వాలి.

ఇ) బదుగురు (5) అభ్యర్థినులు నాన్-స్టైపెండరీ పద్ధతిపై ప్రవేశము పొందుదురు.

2. 2 సంవత్సరముల బి ఎస్‌సి. (నర్సింగ్) డిగ్రీ కోర్సు (కండెన్స్ కోర్సు):

ఎ) ఆంధ్రప్రదేశ్ మెడికల్ డిపార్టుమెంట్ యొక్క నర్సింగ్ బ్రాంచిలో పనిచేయుచున్న రెజిస్టర్డ్ నర్సులు ఈ కోర్సులో ప్రవేశమును పొందుటకు అర్హులు.

బి) టైలాడకర్ మరియు ఎడికల్ సైన్సులో అప్షనల్ సబ్జెక్టులుగా కలిగివుండి హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ లేదా ప్రి యూనివర్సిటీ కోర్సు లేదా ఇంటర్మీడియట్ లేదా తత్సమానమైనది అభ్యర్థినులు పాస్ అయివుండాలి

సి) పూర్తి చేసిన దరఖాస్తులు వారు పనిచేయుచున్న ఇన్‌స్టిట్యూషనుల హెడ్‌ల ద్వారా పంపబడు చేయాలి.

డి) ప్రవేశములు సీనియారిటి బేసికి పై జరుగును.

ఇ) అయిదుగురు (5) సర్వీసు అభ్యర్థినులకు ప్రవేశములకలదు.

పై తెల్పిన రెండు కోర్సులకు దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయడానికి రు. 1/-మని ఆర్డరు ద్వారాగాని లేదా పోస్టలు ఆర్డరు ద్వారాగాని చెల్లించి ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ నర్సింగ్, బోయిగూడ, హైదరాబాద్-4 వారి కార్యాలయం నుండి పొందవచ్చును. క్రావ్ చేసిన పోస్టలు ఆర్డరు అంగీకరించబడవు. దరఖాస్తు ఫారములు పోస్టుద్వారా పొందగోరు దరఖాస్తుదారులు వ్యంత చిరునామా కలిగి 9"×3" (24×10 సెం.మీ) పొడవుగల 25 పైసల వాటపు అంటించిన కవరు పంపవలయును.

దరఖాస్తు ఫారములకొరకు అభ్యర్థన పత్రములు ప్రిన్సిపాల్, కాలేజీ ఆఫ్ నర్సింగ్ హైదరాబాద్ వారి కార్యాలయమునకు పంపకొనుటకు ఆఖరు తేదీ 1-7-1972 అయివున్నది. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తీసుకొనుటకు ఆఖరు తేదీ 7-7-1972 అయివున్నది. 1-7-1972 తేదీ తర్వాత వచ్చు దరఖాస్తు ఫారములు పరిశీలించబడవు.

(టి. హెచ్. ఎ. ఖాన్)
ప్రిన్సిపాల్.
కాలేజీ ఆఫ్ నర్సింగ్, హైదరాబాద్. (ఎపి)

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంకేతిక విద్యాశాఖ

ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడకు అనుబంధంగా వున్న ఇండస్ట్రియల్ స్కూలు

1972-73 సంవత్సరమునకు ప్రవేశములు

ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడకు అనుబంధంగా ఉన్న ఇండస్ట్రియల్ స్కూలులో 1972-73 సంవత్సరమునకు ఈ క్రింద తెలుపబడిన కోర్సులలో ప్రవేశమునకు అర్హత గల అభ్యర్థులనుండి దరఖాస్తుల కొరబడుచున్నవి.

కోర్సు పేరు	కాలపరిమితి
1. ఆటోమోటివ్ సర్వీసింగ్	2 సంవత్సరములు
2. కార్పెంటరీ మరియు కాబినెట్ మేకింగ్	3 సంవత్సరములు
3. ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ వెల్డింగ్	2 సంవత్సరములు
4. ఎలక్ట్రిక్ వైరింగ్	2 సంవత్సరములు
5. ఫౌండరీ మెటలర్జీ	3 సంవత్సరములు
6. పాటరీ మరియు సిరామిక్స్	2 సంవత్సరములు

ట్యూషను ఉచితము: చదువుకోవలసిన విద్యార్థులు కాషన్ డిపాజిట్ రు 5/- మరియు అప్లికేషన్ ఫారము రు. 25/- గేమ్స్ ఫీ రు. 2/-, అసోసియేషన్ ఫీ రు 2/- స్టేషనరీ ఫీ రు 2/-కట్టాలి

అప్లికేషన్ పి కోర్సులో చదువుకోవడానికి అభ్యర్థులు పాస్ 3rd ఫారము లేక పాస్ 8వ క్లాసు లేక ఇంగ్లీషులో పాస్ VIII పాస్ లేక సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ ఇక్కడగిలెట్ స్కీము క్రింద కొత్తగా 10 క్లాసు అర్హత్తలు కావాలి.

సయిపంస్: ఒక్కొక్క క్లాసుకు నల

రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ అప్రెంటిస్ షిప్ ట్రెయినింగ్ ప్రోగ్రాం, సదరన్ రీజియన్, గిండీ, మద్రాసు-32.

అప్రెంటిస్ చట్టం 1961 క్రింద ఫుల్‌టర్మ్, అప్రెంటిస్‌ను మార్చి 1972 లో జరిగిన ఆలిండియా ట్రేడ్ టెస్టు ఫలితము

ఆంధ్రప్రదేశ్‌లో 1972 మార్చిలో అప్రెంటిస్‌కు జరిగిన ఆలిండియా ట్రేడ్ టెస్టులో కృతార్థులైనట్లు ప్రచురించిన కేంద్ర ప్రభుత్వ ఎస్టాబ్లిషుమెంటుయొక్క అప్రెంటిస్ రోల్ నెంబర్లు దిగువ ఇవ్వబడినవి

రోల్ నెంబర్లలో అప్రెంటిస్ ట్రేడ్ టెస్టులో తప్పినవారు.

మార్కులు వగైరా మరియు టెస్టులో ఏ ఏ సబ్జక్టులలో హాజరు కావలసి వచ్చినదీ మొదలైనవాటికి వారు వెళ్ళిన ట్రెయినింగుకు వెళ్ళి ఎస్టాబ్లిషుమెంటుకు దరఖాస్తు చేయవలయును. ట్రేడ్ టెస్టు ఫీజు రు. 5/- లు చెల్లించి సెప్టెంబరు 1972 లో జరుగబోవు తదుపరి ట్రేడ్ టెస్టులో హాజరుకావచ్చును. ఈ సౌకర్యము కార్మిక ప్రయోజన ప్రచారశాఖ "XXXIII Misco social and developmet organisation- Union labaur & Employment" అనే హోదా చెల్లించాలి కంట్రాక్టు రిజిస్టరు నెంబరు, ట్రేడు, ఎస్టాబ్లిషుమెంటు పేరు, ట్రెయినింగుకు వెళ్ళిన నెంబరు వగైరాలు యివ్వబడిన దరఖాస్తుతోపాటు ఒరిజినల్ తులనా ఈ డైరెక్టరేటుకు పంపవలయును.

సెంట్రల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్

ఫిట్టర్: F-17 F-24 నుంచి F-26 F-44 F-45 F-81 నుంచి F-87 F-91 F-94 F-95 F-98 నుంచి F-100 F-103 F-105 నుంచి F-108 F-110 నుంచి F-125 F-127 నుంచి F-130 F-134 F-136 నుంచి F-141 F-143 నుంచి F-146 F-148 F-152 F-158 F-426 నుంచి F-429 F-431 F-435 F-440 F-441 F-451.

టర్నర్: T-160 T-162 T-164 T-165 T-168 నుంచి T-170 T-172 నుంచి T-175 T-179 నుంచి T-181 T-187 T-192 నుంచి T-194 T-196 T-197 T-199 T-203 T 205 T 208 నుంచి T-210 T-212 నుంచి T-215 T-217 నుంచి T-224 T-443 T-445 T-446 T-450

M/మెస్త్రీ: M-Mil-238 నుంచి M-Mil-240 M-Mil-243 M Mil-245 నుంచి M Mil 250

m/వ్రేంచర్: m-GR-256

m/c/ssp: m-ssp-273 m-ssp 274

షీట్ మెటలర్క్రాఫ్ట్: SMW-317 318 321 324 326 నుంచి 328

వెల్డర్ జి అండ్ ఇ WL 330 338 నుంచి 344 346 447

పాట్రన్ మేకర్: PM 280

మోల్డర్: MOL-286 నుంచి 289 293 నుంచి 296 298 నుంచి 303

కార్పెంటర్ Carp-399 401 నుంచి 403 408

ఎలక్ట్రీషియన్: E-357 నుంచి E-361 E-364 E 370 నుంచి 374 E-379 E-380 E-383 నుంచి E-388 E 433

Mech M-V MM-415 MM-417 నుంచి MM-420

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్, విశాఖపట్టణం

ఫిట్టర్: C/1 నుంచి C/24 మరియు C/140

టర్నర్: C/25 నుంచి C/42 C/44 C/45 C/47 C/48

మెస్త్రీ: C/144

వెల్డర్ G అండ్ E: C/50 నుంచి C/71 C/74 C/75 C/77 C/78

షీట్ మెటల్ వర్కర్: C/79 నుంచి C 82 మరియు C/84 నుంచి C/87

ఎలక్ట్రీషియన్: C/88 నుంచి C/109

పైప్ ఫిటర్: C/103 నుంచి C/109

కార్పెంటర్ C/110 నుంచి C/118

ఎంజిన్: C/120 నుంచి C/138 C/142 C/143

davp 591(16)/72

సెంట్రల్ ఎక్సయిజ్ ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీసు II.

హైదరాబాద్.

డి. ఓ. ఆర్. నెం: 13/12 (సి యూ యస్) తేదీ 28.4.72

నోటీసు

కస్టమ్స్ చట్టం కింద హైదరాబాద్ హెడ్ క్వార్టర్సుకు చెందిన కస్టమ్స్ సెంట్రల్ ఎక్సయిజ్ ప్రివెంటివ్ అధికారులు ఈ కింద వివరించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

క్ర. సం.	స్వాధీనం చేసుకున్న తేదీ	స్వాధీనం చేసుకున్న తేదీ	లారీ రసీదు నెంబరు, తేదీ	వస్తువుల వివరణ	క్యాంటీటీ
1.	మెసర్స్ రాక్‌మల్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ. మహరాజ్‌గంజ్ హైదరాబాద్-2 కన్సైనర్. హరీష్ లాయ్	15.2.72	98416/ 12.2.72 రాక్‌మల్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లొండాయికి వెళ్ళినది	హాగ్ బార్ బేరింగ్స్ ఒకటి యు. ఎ 209 అర్మనీ తయారు	
2	—	—	,,	అర్మా ప్రిసిషన్ బేరింగ్స్ 130 ప్రిసిషన్ బేరింగ్స్. అర్మనీ తయారు	18
3.	—	—	,,	ఒక అన్మాపెరి అగ్రాయింట్ మెంట్ వైర్ - 1972 అర్మనీ ముద్రించిన ఇంజిన్ ఆయిల్ అర్మనీ 1972 రెస్	ఒకటి
4.	—	—	,,		ఒకటి

న వివరించిన వస్తువులను హైదరాబాద్‌కు కస్టమ్స్ చేయబడ్డాయి. లారీ రసీదులో పేర్కొన్న సరుకులు కల్పితమైనవని తెలుస్తున్నది.

ఇలా ఇలా వుండగా, 1941 ఇండియా అండ్ ఎక్స్‌పోర్టు (కంట్రోల్) చట్టం లోని 3(2) సెక్షన్ కింద చదువుకునే 1962 కస్టమ్స్ చట్టం కాలాకు 111 (డి) సెక్షన్ క్రింద అదేచట్టంలో 11 వ సెక్షన్‌లోని ప్రొవిజన్లను విరుద్ధంగా వున్నందుకు పైన పేర్కొన్న విదేశ సంబంధమైన వస్తువులు స్వాధీనమునకు వచ్చినవి కాబట్టి బాధ్యత కల్గివున్నాయి

అంతేకాకుండా పైన వివరించిన వస్తువులు భారతీయమైన వాటివికూడా 1962 కస్టమ్స్ చట్టం 119 వ సెక్షన్ కింద జప్తుచేసుకొనడానికి బాధ్యత కల్గివున్నాయి.

ఇలావుండగా విదేశాలకు చెందిన వస్తువులను పారవేయడానికి 1962 కస్టమ్స్ చట్టం 112 (బి) సెక్షను ప్రకారం బాధ్యత కల్గివున్నాయి

కాబట్టి ప్రస్తుతం, ఈ వస్తువుల కాలాకు స్వంతదారుడు ఎవరైనా వున్నపక్షంలో, ఈ నోటీసు ప్రచురించిన పదిరోజులలోగా ఆ వస్తువులను కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు స్వాధీనం చేయకూడదో, పైన పేర్కొన్న 1962 కస్టమ్స్ చట్టంలో పొందుపరచిన నిబంధనల ప్రకారం వారిపై చర్య ఎందుకు తీసుకోరాదో తెలుపుతూ అసిస్టెంట్ కలెక్టర్, సెంట్రల్ ఎక్సయిజ్, ఐ.డి.వో II, హైదరాబాద్-1 కి తెలియజేయవలసినదిగా ఇందుమూలంగా ఆదేశించడమైనది.

నిర్ణయించిన గడువులోగా ఎటువంటి విన్నపాలు రాకపోయినా, ఈ నోటీసుకు ఎత్తు తిరం రాకపోయినా ఆ వస్తువులను "అన్ క్లెయిమ్‌డ్"గా నిర్ధారించి, చట్టం ప్రకారం తగిన చర్య తీసుకొనబడుతుంది

(సం) సి యస్. రామకృష్ణన్,
అసిస్టెంట్ కలెక్టర్,

davp-532(18)72.

విపణివీధి

విజయవాడ

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 12—

బంగారం 1 కి. గ్రా	620.00
వెండి 10 గ్రా.	5.30

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	350.00
పాలకొల్లులో	310.00
అమలాపురంలో	300.00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, జూన్ 12—

వేరుశనగపప్పు	148.00
వేరుశనగమానె	375.00
వేరుశనగనిండి	41.50
ఆముదం మానె	290.00

ధాన్యం

అక్కుమ్లు 100 కి. గ్రా.	68.00
నెంబర్లు	82 00

బియ్యం

అక్కుమ్లు 100 కి. గ్రా.	107.00
నెంబర్లు	128.00

అపరాలు

కందులు	140.00
మినుములు	205.00
పెసలు	150.00
శనగలు	115.00
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగమానె	378.00

శ్రీకాకుళం జిల్లాలో 22 వ స్కూళ్ళు ప్రారంభం

శ్రీకాకుళం, జూన్ 12— ఈ సంవత్సరం తీవ్రమైన ఎండల మూలంగా జూన్ 12 వ తేదివరకే పాఠశాలలు మరి పది రోజులపాటు వేసవి సెలవులు ఇస్తున్నట్లు విద్యా శాఖ డైరెక్టరు ప్రకటించారు. అంటే రాష్ట్రంలోని పాఠశాలలు 22 వ తేదీన పునః ప్రారంభిస్తారు

తంతి-తపాల శాఖ

దిగువ వాటికి సెందడు తీసుకొనుటకు ఆఖరు తేదీ 27-6-72 మధ్యాహ్నం గం. 3.00 ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రికల్ డివిజన్, సి అండ్ టి, మద్రాసు-8 వారిచే బొడిగింపబడినది.

1 కొయంబత్తూరులో సి అండ్ టి హెచ్ క్వార్టర్లలో ఇ. ఐ. మరియు హాస్టల్ ఎర్పాటు ఎనిమిదు విలువ రు 31,065 ఎర్పిస్తుమని రు. 777

2. విజయవాడలోని టాక్స్ కాయిస్కులు మరియు టాక్స్ బిల్డింగ్ కు ఇ ఐ మరియు వాయులు ఎర్పాటు ఎనిమేటు విలువ రు 34,710. ఎర్పిస్తుమని రు. 868 డిపాజిట్ వాయులు ప్రతి జాబు ఖరీదు రు. 5/-లు. సెందర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ 26-6-72 గం.4 00ల వరకు. సెందర్లు 27.6.72 తేదీ మధ్యాహ్నం గం. 4.30 లకు తెరువబడును. ఇతర వివరములలో మార్పులేదు. వివరములకు 21.6.72 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును. davp 710(433)/72

చర్మ వ్యాధులు

డయాబెటిస్

ఆర్. శంకరనారాయణన్, బి.ఎ., బి.ఎల్., సిద్ధవిధానంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా, తర్జం పొట్టులు, రసి కాయలు, సోరిసిస్, (స్కాలీ హార్మేషన్), పుర్రుగ్జానం లేకపోవుట, వల్లమచ్చలు యింకా యితర దీర్ఘ చర్మవ్యాధులకు విశిష్టమైన చికిత్సలను కనిపెట్టారు. రోగులు ఆయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని మందులు తీసుకోవచ్చు.

డయాబెటిస్ : దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడు ప్రజలు మా మందుల ద్వారా మంచి చికిత్స పొందగలరు— మూడుమాసములకే శాశ్వతముగా ఈ జబ్బు నయమగును. 30 రోజుల మెడిసిన్ కొర్సు రు. 7/-

ఆయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో వ్రాసి, మందులను పోస్టుద్వారా తెప్పించుకోవచ్చు.

మచిలీపట్నం	—	13-6-72. ఇంద్ర భవన్.
తాడేపల్లిగూడెం	—	14-6-72. శాంతి విలాస్ హోటల్.
కాకినాడ	—	15-6-72. ఉడిపి లాడ్జి,
రాజమండ్రి	—	16-6-72. శాంతి విలాస్ లాడ్జి.
విశాఖపట్నం	—	17-6-72. హోటల్ ఊటీ.
గుంటూరు	—	19-6-72. ఉడిపి శ్రీకృష్ణ భవన్,
చీరాల	—	20-6-72. జీవన్ లాడ్జి.
ఒంగోలు	—	21-6-72. హోటల్ అభిలాష్,
నెల్లూరు	—	22-6-72. కోమల లాడ్జి.
తిరుపతి	—	23-6-72. హోటల్ భీమాస్

Ananda Vaidyasalai,
PALANI Tamil Nadu

సెంట్రల్ ఎక్సయిజ్ ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీసు II

హైదరాబాద్

డి. ఓ. ఆర్. నెం. 14/12 (సి యూ యస్) తేదీ 28-4-1972

నోటీసు

హైదరాబాద్‌లోని కస్టమ్స్, అండ్ సెంట్రల్ ఎక్సయిజ్ హెడ్ క్వార్టర్స్, ప్రివెంటివ్‌కు చెందిన అధికారులు కస్టమ్స్ చట్టాన్ని ధిక్కరించినందుకు ఈ కింద వివరించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రతివస్తువు ఎదురుగా స్వాధీనము చేసుకున్న క్యాంటిటీ వివరాలు పొందుపరచడం జరిగింది.

స్వాధీనం చేసుకున్న స్థలము: మెర్సర్స్ రాక్‌మల్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ, మహరాజ్‌గంజ్, హైదరాబాద్-12. కన్సైనర్ - హరీష్‌లాయ్.

స్వాధీనం చేసుకున్న తేదీ: 15-2-1972.

లారీ నంబరు. నెంబరు, తేదీ: 98191 - 10-2-194, బొంబాయిలోని మెర్సర్స్ రాక్‌మల్ ట్రాన్స్‌పోర్టుకు చెందినది.

వస్తువుల వివరాలు:

1 టెక్కోరామ్ పి. యం. 353 బి అర్ 1030 రబర్ ప్యాడ్ ఇంగ్లండ్‌లో తయారీ-12.

8. అక్రాస్ రబ్బర్ హైడ్రాలిక్ బ్రేక్ పార్ట్స్ జర్మనీలో తయారీ-6.

2. గోయెట్ ఒక సెటు పిస్టన్ రింగ్స్. పశ్చిమ జర్మనీలో తయారీ-13.

4. హాగ్ బార్ బేరింగ్స్ జర్మనీలో తయారీ ఎ యు 209 ఎ.52 బి.2.

5. హాగ్ బార్ బేరింగ్స్. జర్మనీలో తయారీ. 1042 84 ఎ. సి. బి-6

6. హాగ్ బార్ బేరింగ్స్ 509043-ఎ-4.

7. యస్. కె యస్. బాల్ బేరింగ్ 3130 53 బి జర్మనీలో తయారీ-3.

8. యస్. కె. ఎఫ్ బాల్ బేరింగ్ యస్. యు. 209 యస్. టి జర్మనీలో తయారీ-3.

9. యస్. కె. యస్. బాల్ బేరింగ్ నెం. 32 48 39ఎ. జర్మనీలో తయారీ-2.

10. యస్. కె యస్. బాల్ బేరింగ్ నెం. 321169-18 జర్మనీ తయారీ-4.

11. బాలటిఆర్ రోలర్ బేరింగ్ నెం. 94622 పశ్చిమ జర్మనీ తయారీ-6

12. గ్లైకో-గెయిట్ లైనర్ బేరింగ్ కాపర్ లీడ్ 49/4. జర్మనీలో తయారు (ఒరిజినల్ ఎర్రటివి. లేకుండా ఒకటిక్కు)-3.

13. గ్లైకో 71-1011 యస్. టి. డి. విడిభాగాలు 25 యం. యం. రెండు పాకెట్లలో. జర్మనీ తయారీ-20

14 బాల్ అండ్ రోలర్ బేరింగ్స్ రాన్‌సమ్ అండ్ మార్టన్ బేరింగ్స్ కంపెనీ లిమిటెడ్ ఇంగ్లండ్ తయారీ ఆర్ అండ్ యం. 702-2

భారతీయ వస్తువులు

1. ఇండియన్ విమ్ లిమిటెడ్. మద్రాసు. తయారుచేసిన తయారు చేసిన పదిరీ పాక్ పసన్స్ వర్కింగ్-384-6.

2, కోర్కర్-బేరింగ్స్ బుషెస్ అండ్ సి కె టి యస్ బేరింగ్స్ టు హ్యూజ్ సి. 8 యం. 165-6 2 సి.

రెండవ పాకేజి:

బాక్స్ నిలింబర్-లైసర్-12.

పైన పేర్కొన్న వస్తువులు హైదరాబాద్‌కు కస్టమ్స్ చేయబడ్డాయి, లారీ రసీదులో పేర్కొన్న సరుకులు కల్పితములని తెలుస్తున్నది.

ఇలా వుండగా 1947 ఇండియా అండ్ ఎక్స్‌పోర్టు (కంట్రోల్) చట్టంలో 3 (2) సెక్షనులో కలిపి చదువుకునే 1962 కస్టమ్స్ చట్టంలోని 111 (డి) సెక్షను కింద, అదే చట్టంలోని 11 వ సెక్షనులో ఉదహరించిన ప్రొవిజన్లకు విరుద్ధంగా వున్నందున పైన పేర్కొన్న వస్తువులతో విదేశీయమైన వాటిని స్వాధీనం చేసుకోదగినవిగా కలిపి స్వీకరిస్తున్నది.

ఇది ఇలా వుండగా పైన పేర్కొన్న వస్తువులలో భారతీయమైన వాటిని 1962 కస్టమ్స్ చట్టంలోని 112 (బి) సెక్షను కింద ఈ వస్తువుల కాలాకు స్వంతదారు పారవేసి నిరించబడడానికి అర్హతగలిగి వున్నాడు.

కాబట్టి ఇప్పుడు పై వస్తువుల కాలాకు స్వంతదారులు ఈ నోటీసు ప్రచురించబడిన పదిరోజులలోగా పైన వివరించిన వస్తువులను కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు స్వాధీనం చేయరాదో, 1962 కస్టమ్స్ చట్టంలో పొందుపరచబడిన ప్రొవిజన్ల ప్రకారం చర్య ఎందుకు తీసుకోవరాదో తెలుపుతూ సంతాయిషీ అసిస్టెంట్ కలెక్టర్, సెంట్రల్ ఎక్సయిజ్, ఐ.డి.వో II హైదరాబాద్-1 కి తెలియజేయవలసినదిగా ఆదేశించబడుతున్నారు.

పేర్కొన్న వ్యవధిలోగా సమాధానం రాదు వక్షంలో, ఈ నోటీసుకు సమాధానం రాని పక్షంలో, ఈ వస్తువు సు అన్‌క్లెయిమ్‌డ్‌గా రాగలిగి, చట్టం ప్రకారం తగిన చర్య తీసుకొనబడుతుంది

(సం) సి యస్. రామకృష్ణన్,
అసిస్టెంట్ కలెక్టర్

DAVP 532 (19)72

ఆంధ్రజ్యోతి విచిత్ర వారపత్రిక చదవండి.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

ఆధునిక పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు వెల్కి పెనిసిలిన్లను సంప్రదించండి. (22 సంవత్సరాల అనుభవం) డా॥ రాయ్ గవర్నమెంటు రిజిస్టర్డు) పరిపక్వము పరమాణు బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖమయం చేసుకోండి. పరమాణు బలహీనత మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సల కూడా నయం చేయబడును. ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపించబడినది.

సంప్రదించు వేళలు: ఉ॥ 11.00 నుండి 1.00 గం. మా॥ 4.00 నుండి రాత్రి 9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్ ప్రాంత ఆఫీసు: మొదటి అంతస్తు, గాంధీనగరం (అలంకార్ టాకీస్ ఎదుట) విజయవాడ-3 (ఫోను: 74653) హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు, పెయింట్ మెరీ రోడ్ (మనోహర్ టాకీస్ వద్ద) సికింద్రాబాద్ (ఫోను: 72184)

నావల్ డాక్ యార్డు, అప్రెంటిస్ స్కూల్. బొంబాయి

అప్రెంటిసెస్ ట్రెయినింగ్

"నేవీగ్నెపు ట్రేడ్స్‌లో అప్రెంటిసెస్‌షిప్ సివిలియన్స్‌లో ప్రవేశానికి ఒక పోటీపరీక్ష 1972 సెప్టెంబర్ ఒకటవ తేదీనాటికి 14 మరియు 19 సంవత్సరాల వయస్కులైన బాలురకు భారతదేశ మంతటా రిక్రూటింగ్ కేంద్రాలలో 1972 జూన్ నెలలో నిర్వహిస్తారు. వెనుకబడిన తరగతుల, తెగలవారికి వయోపరిమితి అయిదు సంవత్సరాలు సడలింపబడుతుంది, ట్రేడుల ఎదురుగా అభ్యర్థులకు కావలసిన అర్హతలను పొందుపరచడం జరిగింది.

ట్రేడు	అర్హతలు
ఎలక్ట్రీషియన్ మిలి వైర్లెట్ మెయింటెనెన్సు మెకానిక్	మెట్రిక్యులేషన్ గాని, హయ్యర్ సెకండరీ పరీక్షకు ఒక తరగతి తక్కువ అయిన పదవ తరగతి పరీక్షగాని పాసు అయి వుండాలి ముఖ్యంగా సైన్సులో.
ఫిట్టర్ టర్నర్ వెల్డర్	మెట్రిక్యులేషన్ పరీక్ష గాని, తత్సమానమైన దానికిగాని రెండు తరగతులు తక్కువగా తప్పని పరిగా చదివి వుండాలి, లేదా హయ్యర్ సెకండరీ పరీక్షకు సైన్సు ప్రాధాన్యత కలిగి వుండి మూడు తరగతులు తక్కువగా చదివి వుండాలి.

15 శాతం జీతంతో పెంచబడిన తరగతుల వారికి 7½ శాతం జీతం పెంచబడిన తరగతి వారికి, 27½ శాతం జీతం యుద్ధంలో చనిపోయినవారి డిపాండెంట్లకు కేటాయించడం జరిగింది.

మొదటి అదు మాసాలు అప్రెంటిస్‌లకు నెల ఒక్కొంటికి 70 రూపాయల చొప్పున, తదుపరి అదు మాసాలకు 80 రూపాయల చొప్పున, తరువాత రెండు, మూడు సంవత్సరాలకు వరుసగా 90 రూపాయలు, పంచి రూపాయల చొప్పున, ఉపరి యూనివారంతో పాటు సబ్సిడీ చల్లిస్తాడు హాస్టల్ వసుపాయం కల్పించబడదు కనుక అభ్యర్థులు బొంబాయిలో తాము స్వంతంగా బోజన, వసతి వసుపాయాలు చేసుకొనవలసివుంటుంది.

ధరఖాస్తు ఫారాలు, తదితర వివరాలు, అప్రెంటిస్ షిప్ ముగించిన తరువాత భవిష్యత్తులో ప్రాస్పెక్టస్ పంపబడింది వివరాలను దగ్గరలో వున్న రిక్రూటింగ్ కేంద్రం, లేదా కార్యాలయంలో పొందవచ్చు. పూర్తిచేసిన ధరఖాస్తులను రిక్రూటింగ్ కేంద్రం, లేదా కార్యాలయంలో స్వీకరించడానికి కడపటి తేదీ 1972, జూన్ 24.

davp-72/61



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao.